విశాఖలో యోగా
ఇంటర్నేషనల్ డే

2వ పేజీలో..

స్కీమ్‌ల పేరుతో
స్కామ్‌లు చేశారు
జగన్ ప్రభుత్వం నిర్వాకంపై అనగాని విమర్శలు
2లో.

www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
గురువారం 22- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 245 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

## మావో అగ్రనేత కేశవరావు మృతి

### ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు హతం

### కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు



ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో ఆపరేషన్
- నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు
- మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు ,.84మంది లొంగుబాటు
- గణపతి తర్వాత పార్టీ పగ్గాలు



**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి అమిత్ షా**

**నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా**

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్‌బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత

**నంబాల కేశవరావు ఉద్యమ ప్రస్థానం**

సిపిఐ మావోయిస్టు ప్రధాన కార్యదర్శి కా. నంబల్ల కేశవ రావు ఏ బసవ రాజు ఉద్యమ ప్రస్థానం చాలా గొప్పగా కొనసాగింది. 2018 నుండి ఈ రోజు ఎన్ కౌంటర్ లో మరణించే వరకు ఏడేళ్ళ పాటు కా. బిఆర్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించాడు. అప్పటి వరకు

2

మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారా ష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది"అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

**గణపతి తర్వాత పార్టీ పగ్గాలు**

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న,

2వ పేజీలో..

# ఎపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత

## డిప్యూటి సిఎం పవన్ సమక్షంలో అప్పగింత కార్యక్రమం

### పంటపొలాలను, రైతులను కాపాడడమే లక్ష్యమన్న పవన్

కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చాయి. ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకు మార్,ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు.

బెంగళూరు, (నినాదం):





పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు.

పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు.కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని

2వ పేజీలో..

**ప్రతికూల వాతావరణ**

# పరిస్థితులు


**ఉత్తమ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్**



2

## ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా..

అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు చివాట్లు
బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, (నినాదం):** హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థా నం మందలించింది. పబ్లిసిటీ పొందేం దుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ

# బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

## స్కూలు బస్సు లక్ష్యంగా పేలుళ్లు

### నలుగురు చిన్నారుల మృత్యువాత




**న్యూఢిల్లీ, (నినాదం):** ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నక్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభ మయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని

2వ పేజీలో..

**హయత్‌నగర్‌లో**

## రోడ్డు ప్రమాదం..

### ముగ్గురి దుర్మరణం



**హయత్‌నగర్,(నినాదం)::** హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో

02

నేషనల్ హెరాల్డ్

## కేసులో విచారణ

### సోనియా, రాహుల్ 142 కోట్లు లబ్ది పొందారు

ప్రత్యేక కోర్టులో ఇడి సంచలన ఆరోపణలు



02

**న్యూఢిల్లీ, (నినాదం):**

నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు లబ్ది పొందారని పై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది.

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

## కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర

### ఎన్నినోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం

కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు

**నల్గొండ, (నినాదం):** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందనీ, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని



02




02

## రానున్న మూడ్రోజులు వర్షాలు

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన**

**హైదరాబాద్,(నినాదం):** హైదరాబాద్‌తోపాటురాష్ట్రంలోని పలుజిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

## యోగా మన వారసత్వ ప్రక్రియ

### అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే: సిఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):**

యోగా ఇంటర్నే షనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజర వుతారని అన్నారు. బుధవారం మీడి యాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యో గా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడా నికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహదపడుతుందని తెలి పారు. నేడు ప్రపంచంలో అన్ని దేశా ల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు.

యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్న ట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7నుంచి 8గంటల వరకూ విశాఖ పట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాల్లో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొ న్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపా ర్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైం ది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించను న్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి

2వ పేజీలో..

# దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

## సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,(నినాదం):** ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు.

"పహల్గాం ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారు.దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రానికి

2లో..

**'సజ్జల' ఎస్టేట్‌లో 63 ఎకరాల ఆక్రమిత**

## భూమి స్వాధీనం



**కడప, (నినాదం):** వైఎస్సార్ జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని వైకాపా నేత, గత ప్రభుత్వంలో సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఎస్టేట్‌లో ఆక్రమిత భూములను ప్రభు త్వం స్వాధీనం చేసుకుంది. సర్వే నంబరు 1,629లో 11 వేల ఎకరాల భూమి ఉంది. అందులో 63 ఎకరాలను

2లో..

కార్యకర్తల బాధ్యత

# తీసుకుంటా..

### ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా: లోకేశ్

**అమరావతి, (నినాదం):**

వైకాపా హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు.



కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు.

హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్థికంగా ఆదుకుంటానని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ ధైర్యం చెప్పారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని నిర్ణయించారు.

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసిం హారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకా కుళం జిల్లా కోటబొ మ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మిం చారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

**ఎంటెక్ టు నక్సలిజం**

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామా నికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..**

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పని చేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యద ర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యంసిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలి పారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటన లో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగి వస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొం డల మధ్యకు వచ్చాక మావోలు అకస్మా త్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపో యే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘట నలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మ తోపాటు మరో 27 మంది మరణించారు.


ఎపికి ఆరు కుంకీ

# ఏనుగుల అప్పగింత

పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమం చడం వల్ల ఏనుగులు జనావాసాల్లోకి వస్తున్నాయా లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఆ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా.. వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియన ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

# భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని

**ఎక్స్ వేదికగా నంబాల హతంపై స్పందన**



**న్యూఢిల్లీ, (నినాదం):** ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. 'మా అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నాం. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని రాసుకొచ్చారు. మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

ఈ నేరంలో వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలిపింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

**సిఎం రేవంత్పై అనుచిత వ్యాఖ్యలు సహించం**

**కెటిఆర్‌ను హెచ్చరించిన విప్ బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్, (నినాదం):** కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు కెటిఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అనవసరంగా మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుండి వాటిని నడిపిస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాలో రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇక కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి కులేశ్వరంగా మారిందని ఎద్దేవా చేసారు. ఈసారి కాళేశ్వరం లేకపోయినా రికార్డు స్థాయిలో పంట పండింది. ఇది మీ కళ్ళకి కనిపించడం లేదా? నల్గొండ జిల్లా మా హయాంలో అన్నం పెట్టే జిల్లాగా మారింది. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని అన్నారు. స్కాంల చరిత్ర ఆ పార్టీదే అని బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసారు. ఇక వేయి ఎలుకలు తినిన పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నాడని.. కేటీఆర్ మా సీఎంపై నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.. జాగ్రత్తగా ఉండాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చిల్లర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

# హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం..

ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

# ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా

ప్రశ్నిం చింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవలఅలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మా సనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీ ఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాద నలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏము న్నాయ్ అని వాదిం చారు. ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. 'అసలు ఏం జరుగు తోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగ్యావహరించాలి. భారత్‌కు స్వాతంత్య్రం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతు న్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావిం చడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉం టుంది. కానీ, వీట న్నింటి గురించి మాట్లా డే సమయం ఇదేనా..? కొందరు రాక్ష సులువచ్చి భారత్‌పై దాడి చేశారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతి రేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియా ణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

రాజనీతి శాస్త్ర విభా గంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురిం చి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. 'ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి. లేకపోతే అది వంచనే అవుతుంది' అని పోస్టు పెట్టారు.

# నంబాల కేశవరావు ఉద్యమ ప్రస్థానం

కా. బిఆర్ 2001 లో గత పీపుల్స్ వార్ పార్టీలో సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సిఎంసి) ఏర్పాటు చేసినప్పటి నుండి దానికి బాధ్యుడిగా ఉన్నాడు. 2004 లో సిపిఐ మావోయిస్టు ఏర్పడినప్పుడు కూడా సిఎంసి బాధ్యుడిగానూ, పొలిట్ బ్యూరో సభ్యుడిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తూ విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు.

1973-74 లో ఆర్ఈసి లో విప్లవ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టినప్పటి నుండి వెనక్కు తిరిగి చూడలేదు. ఆయన వరంగల్‌లో ఏబివిపి గూండా, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా మిలిటెంట్‌గా పోరాడటంలో చాలా ముఖ్యమైన పాత్ర వహించాడు. ఆర్ఈసి అంటే రాడికల్ ఇంజనీరింగ్ కాలేజ్ అని పేరు తెచ్చుకోవడంలో ఆయనది కూడా గణనీయమైన పాత్ర.

ఎమర్జెన్సీలో విప్లవకారులందరి మీద నిర్బంధం ప్రారంభం కావడంతో ఆయన అజ్ఞాత జీవితాన్ని ఎంచుకున్నాడు. అప్పటి నుండి ఆయన ఇక వెనుతిరిగింది లేదు. వరంగల్‌లోనే అజ్ఞాత జీవితం గడిపిన కాలంలో వరంగల్ హమాలీలను ఆర్గనైజ్ చేయడానికి ఆయన కొన్ని నెలల పాటి హమాలీగా పనిచేశాడు.

1980 లో అడవిలోకి దళాలను పంపాలని పార్టీ నిర్ణయం తీసుకున్నప్పుడు తూర్పు గోదావరి జిల్లాకు పంపిన మొదటి దళానికి కమాండర్ గా గంగన్న పేరుతో ఆయన వెళ్ళాడు. ఆ తరువాత అంచలంచెలుగా దండకారణ్య ఉద్యమ నిర్మాణంలో ఆయన భాగమయ్యాడు. మొదట ఫారెస్ట్ లయజన్ కమిటీలో ఆ తరువాత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలోకి ఎన్నుకోబడ్డాడు. ఆ తరువాత కొన్ని ఏళ్ల పాటు గంగన్న పేరు తోనే దండకారణ్య కమిటీ కార్యదర్శిగా పనిచేశాడు.

1986 లో ఒక సారి ఆయన ఒక అపాయింట్మెంట్ కు వెళితే ఆ విషయం తెలిసి ఆయనను పట్టుకోవడానికి ఎస్‌టిఎఫ్ పోలీసులు అక్కడ మాటు గాచి ఆయనను పట్టుకోగానే వారిని కొట్టి, వారిపై ఫైర్ చేసి అక్కడి నుండి తప్పుకున్నాడు. అప్పటి నుండి ఈ రోజు ఎన్ కౌంటర్ లో అమరుడయ్యే దాకా ఇక మరి పోలీసుల చేతికి చిక్కి లేదు.

భారత విప్లవోద్యమం సాధించిన అనేక సైనికపరమైన విజయాలకు సిఎంసి నాయకుడిగా ఆయన ప్రత్యక్ష సారధి. 1995 లో ఉన్నత సైనిక ఫార్మేషన్ లు ఏర్పాటు చేయడంలో, 2000 లో పీపుల్స్ గెరిల్లా ఆర్మీ, 2004లో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని ఏర్పాటు చేయడంలో ఆయనది కూడా కీలక పాత్ర. ఈ గెరిల్లా ఆర్మీ కి కమాండర్ గా ఆయన ఏపి, తెలంగాణ, బిహార్, ఝార?ండ్, దండకారణ్యమంతటా బలగాలకు శిక్షణ ఇవ్వడంలోనూ, సైనిక చర్యలలోనూ ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నాడు.

భారత దేశంలో ఎన్నో సార్లు అనేక ఎంఎల్ పార్టీలు విలీనం అయినా, అనేక రాజకీయ సమస్యలతో పాటు, నాయకత్వ సమస్యలతో కూడా కొట్టుమిట్టాడి మళ్ళీ చీలికలకు గురి అయ్యాయి. కానీ పీపుల్స్ వార్, పార్టీ యూనిటీలు విలీనం అయిన తరువాత అయినా, పీపుల్స్ వార్, ఎంసిసిఐ లు విలీనం అయినప్పుడైనా %-% కింది స్థాయిలో కొన్ని ఒడిదుడుకులు, అనైక్యతలు ఉన్నా, కేంద్ర స్థాయిలో బలమైన ఐక్యత సాధించడంలో మిగిలిన నాయకత్వ కామ్రేడ్స్‌తో పాటు కా. బిఆర్ ది కూడా చాలా గొప్ప పాత్ర ఉంది. దండకారణ్యంలో గెరిల్లా బేస్ లు ఏర్పాటు చేయాలని, ప్రజా రాజ్యాధికార సంస్థలను ఏర్పాటు చేయాలనే కీలక రాజకీయ నిర్ణయాలలో కా. బిఆర్ ఎంతో గొప్ప పాత్ర నిర్వహించాడు. విప్లవోద్యమం చాలా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో 65 ఏళ్ల వయసులో కా. బిఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆ గడ్డు పరిస్తితి నుండి బయట పడటంలో పార్టీని ముందుకు నడిపించడానికి తన కొన ఊపిరి దాకా ఆ కామ్రేడ్ ప్రయత్నిస్తూ ఆ ప్రయత్నంలో భాగంగానే ఆ విప్లవ గడ్డ మీద పోరాడుతూనే 72 ఏళ్ల వయసులో కా. బసవ రాజ్ అమరుడు అయ్యాడు. దోపిడీ పీడనలు లేని సమ సమాజాన్ని కాంక్షించి దాని స్థాపన కోసం యాభై ఏళ్ల పాటు నిర్విరామంగా కృషి చేసిన కా. బసవ రాజ్ పీడితుల గుండెల్లో సదా నిలిచే ఉంటాడు.

కా. చారు మజుందార్ తరువాత పోలీసుల చేతిలో అమరుడైన పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబల్ల కేశవ రావు.

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో



**న్యూఢిల్లీ, (నినాదం):** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్తాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం. ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసినప్లాట్ ఫారమ్‌లను విని యోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సా ప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తిం చారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్తాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అం గీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమ యంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించిం ది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తర చుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నా రన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమి షన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలి యాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడే దానినని, రెండు సార్లు పాకిస్తాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయా ణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచ యమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్తాన్ నిఘా అధికా రులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబై ల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానిం చలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పు కుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్తాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

# బలూచీలో పెట్రేగిన ఉగ్రవాదులు

ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్తాన్ హోం మంత్రి మొహ్సిన్ నక్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్ట బోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు. బలూచిస్తాన్ చాలా కాలంగా పాకిస్థాన్‌కు అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంగా ఉంది. ఇక్కడి వేర్పాటువాద శక్తులు పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశాన్ని కోరుతున్నాయి. ఈక్రమంలో అనేకసార్లు పాకిస్థాన్ సైన్యాన్ని, పలువురని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య భారీగా పెరగడం విశేషం. ఈ క్రమంలోనే బలూచిస్తాన్‌లో జరిగిన ఈ ఆత్మాహుతి దాడి పాకిస్థాన్ అంతర్గత భద్రతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతం బలోచ్ వేర్పాటువాదులకదలికలతో దద్దరిల్లిపోతోంది. ముఖ్యంగా బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేరుతో విప్లవకారులు పదే పదే పేలుళ్లు, కాల్పుల ద్వారా ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కిల్లా అబ్దుల్లా నగరంలోని మార్కెట్ వద్ద కార్ బాంబ్ పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇది ఒక్కటే కాదు, మార్చిలో జరిగిన ఘోర ఘటనలో, ఓ రైలు పై దాడి చేసి 33 మందిని, ప్రధానంగా సైనికులను హతమార్చింది.

# రాగల మూడ్రోజులు వర్షాలు

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికా రులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ఆదేశించారు. మరో రెండు రోజులు వర్షాలు పడతాయన్న కారణం చేత సీఎం అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

# ప్రతికూల వాతావరణ పరిస్థితులు

**ఉత్తమ్ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్**

**నల్లగొండ, (నినాదం):** మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలి కాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరు వులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో అప్రమత్తమైన పైలట్ వాతావరణ శాఖసూచన మేరకు కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ బయలుదేరుతారని అధికారులు వెల్లడించారు.

# విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే


సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతు న్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించను న్నారు. జూన్ 21న విశాఖ ఆర్‌కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తా మని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్స వాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బం ది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర

**విజయవాడ, (నినాదం):** సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారం దిశగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బుధవారం కృష్ణానది తీరాన హరిత బెరం పార్క్-పున్నమిఘాట్‌లో ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యస నాలు చేయించారు. అనంతరం కృష్ణబాబు మాట్లాడుతూ భారతీయ వారసత్వ, ప్రాచీన సంపదను అందరికీ అందించాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాన మంత్రి చొరవ కారణంగా ఐరాస తీర్మానం తో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి.. ఈ ఏడాది విశాఖలో జరిగే11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని రానున్నట్లు తెలిపారు. యోగా ప్రయోజనాలపై అవగాహన పెం పొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనరతో నెలరోజుల పాటు ఊరూవాడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుతెలిపారు. దాదాపు రెండు కోట్ల మంది ఈ కార్యక్రమా ల్లో భాగస్వాములను చేసేందుకు కృషిచేస్తు న్నామన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వనున్నామని.. వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నామని కృష్ణబాబు తెలిపారు.

# విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం

**మంత్రి నారాయణ**



విశాఖపట్నం: భోగాపురం ఎయిర్‌పోర్టు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఎయిర్‌పోర్టును అను సంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపా దించామని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయని తెలిపారు. 115 రోజుల్లో మిగిలిన ఆరు రోడ్లకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి, జాతీయ రహదారి సంస్థతో సమన్వయం చేసుకొని పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులపై మంత్రి మీడియాతో మాట్లాడారు.

'టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ.7వేల కోట్లు కావాలి. వైకాపా హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారు. 2014-2019 మధ్య 7లక్షల టిడ్కో ఇళ్లు ప్రతిపాదించాం. అవి వైకాపా హయాంలో ఆగిపోయాయి. కేవలం 2లక్షల ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారు. ఎంత ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఈ దసరా కి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం.

ప్రతి ఇంటికి నీరిచ్చేలా 2021లో అమృత్ పథకం కోసం కేంద్రం నిధులిస్తే వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి మళ్లీ నిధులు వచ్చేలా చేశారు. రూ. 834 కోట్ల పనులు అమృత్ పథకం కోసం నిర్దేశించాం. కొద్ది నెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తాయి.

విశాఖ మె ట్రోకి సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతాం. డబుల్ డెక్కర్ మెట్రో కింద డీపీఆర్ ఇచ్చాం. కోటి మంది ప్రజలు ఉన్న హైదరా బాద్‌కు రింగురోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్‌రోడ్డు నిర్మిస్తాం"అని మంత్రి నారాయణ తెలిపారు.

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమీషన్ల పాలనగా మారిందని ధ్వజమె త్తారు. కమీషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వా నికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్లపై మాట్లా డుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సంద ర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రు లు హరీష్‌రావు, ఈటల రాజేందర్ లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజర య్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిం దే. ఈరాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమిషన్‌లు తప్ప ప్రభుత్వా నికి మరో దారి కనిపిం చట్లేదు. పాలన కనిపించడం లేదు.

డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయం గా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలిం ది, 8 మంది ప్రాణా లు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరా టంతో మృతదేహాలను వెలికి తీయడానికి సైతం సాహసం చేయ లేకపోయారు. అక్క డ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొం డలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర లు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొం టు న్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభు త్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# స్కీరమ్‌ల పేరుతో స్కామ్‌లు చేశారు

**జగన్ ప్రభుత్వం నిర్వాకంపై అనగాని విమర్శలు**

**బాపట్ల, (నినాదం):** గత జగన్ ప్రభుత్వంలో అప్పులు తెచ్చి వివిధ స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసి వారి జేబులు నింపుకున్నారని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రెవెన్యూ శాఖలో భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శిం చారు. అటవీ, పేదల భూములను దోచుకున్నారని.. వీరందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుం టు న్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అన్నిరకాల దోపిడీ జరిగిందని అన్నారు. మరోసారి అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం లేకుండా వ్యవస్థలన్నీ ప్రక్షాళన చేస్తున్నామని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా కష్టాలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పర్టీ కార్యకర్తలు కూడా సంతోషంగా ఉండేలా కచ్చితంగా చూసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పార్టీ కార్యకర్తలంతా కష్టకాలంలో పార్టీకి రక్షణకవచంలా నిలిచారని అన్నారు. పార్టీ కార్యకర్తల మనస్సుల్లో ఎప్పుడూ తనకు స్థానం ఉండాలనేది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలే తన కుటుంబ సభ్యులని.. వారి తర్వాతే తనకు ఎవరైనా అని ఉద్ఘాటించారు. కార్యకర్తలను మించి తనకెవ్వరూ ఆత్మీయులు లేరని చెప్పారు. కూటమిలో ఉన్న పార్టీల్లోని కార్యకర్తలకూ ఏదోక సమయంలో తప్పకుండా అవకాశం వస్తుందని, ప్రతి ఒక్కరినీ బాగా చూసుకునే బాధ్యత తమదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ముందు రేపల్లె ప్రాంత అభివృద్ధి ముఖ్యమని.. ఆ తర్వాత పార్టీ కార్యకర్తల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చాలని కోరారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురం నియోజకవర్గాల మాదిరిగా తన నియోజకవర్గం గురించి కూడా అందరూ మాట్లాడుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కోసం టీడీపీ పని చేస్తుందని అన్నారు. పల్నాడులో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చామని గుర్తుచేశారు. మన గ్రామాన్ని, మన నియోజకవర్గాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలసి పనిచేద్దామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.

# 'సజ్జల' ఎస్టేట్‌లో 63 ఎకరాల ఆక్రమిత భూమి స్వాధీనం

సజ్జల కుటుంబ సభ్యులు ఆక్రమించారన్నది ప్రధాన అభియోగం. దీనిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు సజ్జల ఎస్టేట్‌కు చెందిన 184 ఎకరాల్లో 63 ఎకరాల ఆక్రమిత భూమి ఉందని నిర్ధరించారు. ఇందులో 52 ఎకరాల అటవీ భూమి కూడా ఉంది. దీనిపై ఇప్పటికే కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. సీకే దిన్నె తహశీల్దార్ ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకున్నారు. 63 ఎకరాలకు రెవెన్యూ సిబ్బంది హద్దులు పాతి, బోర్డులు పెట్టారు. ఇందులో 52 ఎకరాల అటవీ భూమిని ఆ శాఖకు అప్పగించనున్నారు.

NAME CHANGE

OLDNAME:KARLA VISHWARUTH,Mother Name: Karla Lavanya,Father Name: Karla praveen kumar, NEW NAME: KARLA VEDHARYAN, Bhagwan Colony, Medchal, Malkajigiri, Telangana State



# అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 21(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూముల్లో లక్షల వ్యయంతో బోరు బావులు తవ్వుకొని, విద్యుత్ కనెక్షన్ల కోసం రెండేళ్ల కిందట డీడీలు చెల్లించారు. ట్రాన్స్కో అధికారులు సర్వే చేసి రైతులు నుంచి ఓఆర్సీలు కూడా కట్టించుకున్నారు. కానీ ఇప్పటి వరకు విద్యుత్ లైన్లు వేయ లేదు. వ్యయ ప్రాయాసలకు ఓర్చి అప్పులు తెచ్చి ఓఆర్సీలు చెల్లించి రెండేళ్లు గడుస్తున్నా అధికారులు విద్యుత్ లైన్లు వేయడం లేదని రైతులు వాపోతున్నారు. కౌటాల మండల కేంద్రం లోని విద్యుత్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నామని, సంబంధిత అధికారులు ఎన్ని సార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదనీ, విద్యుత్ కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలున్నాయి. ఈ సంవత్సరం వేసవి కాలం దాటిపోతుందని, రేపో మాపో వర్షాలు కురుస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోరు బావులు తవ్వుకోని కరెంటు కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉంచుకోవాల్సి వస్తోందని రైతులు తమ గోడు వ్యక్తం చేస్తున్నారు. ఎ

**ఇంచార్జీలతో ఇబ్బందులు..** జిల్లాలోని కౌటాల సెక్షన్ పరిధిలో గత ఐదు నెలల కిందట ఏఈ, ఏడీఈ లు బదిలీ కాగా వారి స్థానంలో ఇప్పటి వరకు రెగ్యులర్ అధికారులను నియమించక పోవడంతో విద్యుత్ లైన్ల పనులు స్తంభించి పోయాయి. కౌటాల సెక్షన్లో రెగ్యులర్ ఏఈగా పని చేస్తున్న ప్రేమ్ కుమార్ ను ఆసిఫాబాద్ కు బదిలీ చేసి, ఆయన స్థానంలో బెజ్జూరు ఏఈని ఇంచార్జిగా నియమించారు. అదేవిధంగా కౌటాల ఏడీఈ గా పని చేసిన జే. రాజేశ్వర్ ను ఆసిపాబాదు బదిలీ చేసి, ఆయననే కౌటాల ఇంచార్జిగా కొనసాగిస్తున్నారు. దీంతో ఇంచార్జీలు మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తూ సవితి ప్రేమ 'చూపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో పెండింగులో ఉన్న పనులను అసలే పట్టించుకోక పోవడంతో కొన్ని వ్యవసాయ బావుల విద్యుత్ లైన్లు నెలలుగా అసంపూర్తి దశలో కొట్టు మిట్టాడుతున్నాయి. సంబంధిత రైతులు అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. గత సంవత్సరం జూన్ నెలలో కొన్ని వ్యవసాయ బావులకు విద్యుత్ లైన్లు వేసేందుకు గుత్తేదారులకు వర్క్ ఆర్డర్లు ఇవ్వగా, అగ్రిమెంట్లు చేసుకున్న పనలకు ఇప్పటి వరకు విద్యుత్ స్తంభాలు రాలేదంటే అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థమవుతోంది. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు



అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో బోరు బావులకు, విద్యుత్ లైన్లకు అప్పులు చేసి చెల్లించిన లక్షల రూపాయల వడ్డీల భారం ఆదిర మవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్యాన్ని వీడి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేసి, బోరు బావులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

దివ్య-శక్తి లిమిటెడ్
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
దివ్యశక్తి కాంప్లెక్స్,
ఫ్లాట్ నెం.లు 301-304, 3వ అంతస్తు,
7-1-58, అమీర్‌పేట్,
హైదరాబాద్-500 016. ఇండియా
CIN No: L99999TG1991PLC012764
నోటీసు
సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33ని రెఫర్ చేస్తూ, ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా **31 మార్చి, 2025** నాటి సంవత్సర ముగింపు కొరకు ఆర్థిక ఫలితాలు (ఆడిట్ చేసినవి) ఆమోదించి, రికార్డులలోకి తీసుకొనుటకు హైదరాబాద్ వద్ద వీడియో కాన్ఫరెన్సింగ్ (VC)/ ఇతర ఆడియో విజ్యువల్ విధానాల (OVAM) ద్వారా **29.05.2025న ఉ॥ 10.30 గం॥లకు** కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశమును నిర్వహించబడును.
దివ్య-శక్తి లిమిటెడ్ తరపున
సం/- (ఎన్. హరి హర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశము: హైదరాబాద్
తేది: 21.05.2025

## రాష్ట్ర వ్యాప్తంగా టాప్ 3లో అంతర్గాం పోలీస్ స్టేషన్

- బెస్ట్ పోలీస్ స్టేషన్ అవార్డు అందుకున్న అంతర్గాం ఎస్సై
- రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ టాప్ 3 అంతర్గాం పోలీస్ స్టేషన్



**గోదావరిఖని : మే,21 (నినాదం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపిక లో అంతర్గాం పోలీస్ స్టేషన్ కు మూడవ స్థానం.ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందు కు తెలంగాణ పోలీస్ శాఖ స్టేషన్లలో ని సిబ్బంది. ప్రజలేమనుకుం టున్నారు పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బం ది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అనే విషయాలు తెలుసుకో వడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్ సి ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్ లను ఎంపిక చేయ డం జరిగింది అందులో యూనిట్ ల వారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మూ దవ స్థానం సాధించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం అవార్డు లను డిజిపి జితేందర్ చేతుల మీదుగా కమీషనరేట్ తరుపున మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్ అంత ర్గాం ఎస్ఐ వెంకట్ లు అందుకోవడం జరిగింది. సమాజానికి వారు వారి అంకిత భావంతో కూడిన అమూల్యమైన సేవ అందిచడం పోలీసులు ప్రజలకు సేవలను మెరుగుపర చడానికి వీలు కల్పించింది అని రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తూన్న పోలీస్ అధికారులను, సిబ్బంది నీ రామ గుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఇస్రో శిక్షణా తరగతులకు ఎంపికైన కోదాడ విద్యార్థులు



**కోదాడ, మే 21( నినాదం న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పాఠశాల స్థాయి విద్యార్థులకు రిమోట్ సెన్సింగ్ పరిజ్ఞానం మరియు భూభౌతిక సమాచార వ్యవస్థల పై వేసవి శిక్షణా తరగతులను ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ కార్యాలయం నందు జూన్ 23 నుంచి జూన్ 27 , 2025 వరకు నిర్వహిస్తున్నారు.దీనికి సంబంధించి ఎప్రియల్ 2925 నందు దేశవ్యాప్తంగా ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఆన్లైన్ పరీక్ష నిర్వహించడం జరిగింది.సూర్యాపేట జిల్లా కోదాడ శివారులోని తేజ విద్యాలయ లో పదవ తరగతి చదువుతున్న ఎసిరెడ్డి శ్రీవల్లి , తూనుగుంట్ల సమజ్ఞ ఎంపికయ్యారని ఇస్రో కేంద్ర కార్యాలయం నుండి మెయిల్ ద్వారా సమాచారం వచ్చిందని ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి ఆనందం వ్యక్తం చేసారు.ప్రతిష్ఠాత్మకంగా ఇస్రో నిర్వహిస్తున్న విజ్ఞానదాయకమైన వేసవి శిక్షణ తరగతులకు కోదాడ లాంటి చిన్నపట్టణం నుంచి విద్యార్థులు ఎంపిక కావడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరింత స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ సోమిరెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

## టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్‌ను
# ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఈ నెల 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాల పోస్టర్ ను బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్ర రెవెన్యూ, సంచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీజే ఎఫ్ వ్యవస్థాపక సభ్యుడు ఎ.రమణ కుమార్, టీయూ డబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి పి.యోగానంద్, సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయు నేత అవ్వారి భాస్కర్,



టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రాకేష్ రెడ్డి, సోమేశ్, కోశాధికారి బాబు రావులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **21.05.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) శ్యాంసుందర్ చారి గౌరోజి @అలియాస్ గౌరోజు శ్యాంసుందర్, తండ్రి: గౌరోజి కళాచారి, వయస్సు: 39 సంవత్సరాలు, స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 2-35, నాగపూర్ గ్రా॥, గోపాల్‌పేట మం॥, మహబూబ్‌నగర్-509235, చిరునామా-2: నెం. 4-32, అల్విన్ కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి-500072, బి/ఓ: "శ్రీ వివేకానంద విద్యా నికేతన్" యొక్క యజమాని, నెం. 2-35, నాగపూర్ (గ్రా॥), రేవల్లి (మం॥), వనపర్తి (జిల్లా)-509235, 9666959955, 2) గౌరోజు ప్రియాంక @అలియాస్ జి ప్రియాంక భర్త: గౌరోజు శ్యాంసుందర్, వయస్సు: 31 సంవత్సరాలు, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 2-35, నాగపూర్ గ్రా॥, గోపాల్‌పేట్ మం॥, మహబూబ్‌నగర్-509235, చిరునామా-2: నెం. 4-32, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి-500072, 9908951183. 3) కపిలవాయి రాజు, తండ్రి: కపిలవాయి శ్రీనివాస చారి, వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 20-20, పాత కోట, వార్డు నెం. 10, వనపర్తి-509103, 9885889960. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 34,77,945/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే) |
| HMYTNTF2311260002 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు శ్రీ గౌరోజు శ్యాంసుందర్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 25.11.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 14788/2023, వనపర్తి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. వనపర్తి జిల్లా, రేవల్లి (మం॥), నాగ్‌పూర్ (గ్రా॥) వద్ద సర్వే నెం. 565/1లో 1820 చ॥గ॥లు దానికి సమానమైన 1521.70 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు వైపు: 20.0 అడుగుల రోడ్డు, పడమర వైపు: గౌరోజు కళాచారి, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: గౌరోజు కళాచారి యొక్క ఇల్లు. | |

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్‌ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్‌ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: వనపర్తి — సం/- అధీకృత అధికారి
తేది: 21.05.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డిప్యూటి మేయర్ దంపతుల ఘన నివాళి



**హైదరాబాద్, మే 21 (నినాదం న్యూస్) :** మన దేశ భవిష్యత్తుకు మార్గదర్శకత్వాన్ని చూపించిన దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ నగర గౌరవ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కలిసి, మనికేశవ్ నగర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, శ్రీ రాజీవ్ గాంధీ గారు తీసుకొచ్చిన ఐటి విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరచడం, యువత సాధికారత, సాంకేతికతపై దృష్టి పెట్టడం వంటి ప్రగతిశీల దృక్పథం నేటి భారత ఆర్థిక, సాంకేతిక రంగాలకు మేల్కొలిపిన ప్రేరణగా నిలిచాయని వివరించారు. టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, 'రాజీవ్ గాంధీ ధైర్యసాహసాలు, యువతపై నమ్మకం ఆయనను సమకాలీన నాయకులలో ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఆయన సేవలు యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయి' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం నేతలు, యువజన నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

UNITY Small Finance Bank
Unity Small Finance Bank Limited
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని తేదిన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటిసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1) సి.ఎస్. ఫ్యాబ్రికేషన్, 2) టి. చందన్ సింగ్, 3) రాధిక బాయి రుణ ఖాతా నెం.CFSLHYDLOAN000005001432 స్వాధీనత రకం మరియు తేది : భౌతిక స్వాధీనతా మరియు తేది : 21.05.2025 | డిమాండ్ నోటీసు తేది : 20.06.2024, తేది : 10.06.2024 నాటికి రూ.28,65,269.22 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : టిఎస్, హైదరాబాద్, ఖైరతాబాద్, ప్రేమ్‌నగర్ వద్ద గల 182 చ.గ.లు లేదా 152.15 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.6-3-17/2 గల స్థిరాస్తి యావత్తు (పిటిఐఎన్ నెం.1100608781) సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం : లఖన్ సింగ్ పొరుగువారి ఇల్లు, దక్షిణం : దయానందు పొరుగువారి ఇల్లు, తూర్పు : జిజిబాయి ఇల్లు, పడమర : రోడ్. | |
| **రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం.** | **డిమాండ్ నోటిసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం** |
| 1) ఎస్‌సిఆర్ ఎంటర్ ప్రైజెస్, 2) ఎస్.విజయవర్ధన్ రెడ్డి, 3) నిర్మల సడల, 4) చంద్రారెడ్డి సడల & 5) పి. కీర్తన, రుణ ఖాతా నెం.లు. USFBHYDLOAN000005008301 స్వాధీనత రకం : భౌతిక స్వాధీనతా తేది : 19.05.2025 | డిమాండ్ నోటీసు తేది : 10.02.2025, తేది :03.02.2025 నాటికి రూ.1,48,29,915.26 (రూపాయలు ఒక కోటి నలభై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేను మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, కటేదాన్ గ్రామంలో గల 888.14 చ.గ.లు లేదా 742.48 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.101/ఎఎ/3, 84/ఎ, 84/ఎఎ & 84/ఇలలో భూమి యావత్తు. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం : జి. రాజశేఖర్ రెడ్డి మరియు ఇతరుల భూమి, దక్షిణం : ఎస్. యాదిరెడ్డి భూమి, తూర్పు : జి.రాజశేఖర్ రెడ్డి మరియు ఇతరుల భూమి, పడమర : యజమానుల భూమి మరియు బండి మార్గం. | |

తేది: 22.05.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



**మహేశ్వరం, మే 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమావేశంలో మాట్లాడారు.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోని అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడం కోసం అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నాయక్ వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో పురోగమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, భరత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుగుల జంగయ్య, స్థానికులు కార్యకర్తలు సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్య సేకరణ కేంద్రాలను
# తనిఖీ చేసిన అధికారులు

- ఎప్పటికప్పుడు మిల్లులకు పంపాలని ఆదేశాలు చేసిన జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్

**మేడ్చల్ మల్కాజిగిరి, మే21,(నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రం, మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారు. అకాల వర్షాలు పడుతున్న కారణంగా కొనుగోలు కేంద్ర ఇన్చార్జి ముందస్తు జాగ్రత్తతో ధాన్యం తడవకుండా కొన్న ధాన్యం తర్పలిన్ కప్పుకోవలసిందిగా ఇంకా అవసరమనుకుంటే డీఎంఓ కలిసి అవసమైన తర్పలిన్ తెచ్చుకాలి అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజు కి ఆ రోజు రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎఫ్ఏక్యు పాడి నీ మాత్రమే కొనుగోలు చేయవలెను. కొన్న దాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు.



केनरा बैंक
కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate
జూబ్లీ హిల్స్ బ్రాంచ్ (2493)
Email : cb2493@canarabank.com
Ph No: 9821526302

లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దె తీసుకున్న వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికి లాకర్ అద్దె తీసుకున్నవారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు.
దిగువ పేర్కొన్న లాకర్ అద్దెకు తీసుకున్నవారు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెకు తీసుకున్నవారు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.

| క్ర.సం. | బ్రాంచ్‌పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ నెం. | మొత్తం & కాలం | లాకర్ అద్దెకు తీసుకున్నవారి పేరు & చిరునామా | చివరి ఆపరేషన్ తేది |
|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ జూబ్లీహిల్స్-2493 | 170 | 123001543520 | 57,691/- 3 సం॥లకు పైగా | సురేంద్ర కుమార్ 6-2-601-3, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500018 | 03/07/2021 |
| 2 | హైదరాబాద్ జూబ్లీహిల్స్-2493 | 318 | 123001366132 | 15,434/- 3 సం॥లకు పైగా | సజ్మా బేగం 8.3.229/ఇ/56, వెంకటగిరి, యూసఫ్‌గూడ ఎ పి ఎల్ హైదరాబాద్ తెలంగాణ-500045 | 17/07/2003 |
| 3 | హైదరాబాద్ జూబ్లీహిల్స్-2493 | 135 | 123001377193 | 15,284/- 3 సం॥లకు పైగా | మిర్జా గౌస్ బేగ్ 8/3/231/ఎ/29 2/293 శ్రీకృష్ణ నగర్, ఖైరతాబాద్, హైదరాబాద్-500045 | 05/03/2005 |

తేది: 22.05.2025, ప్రదేశము: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరాబ్యాంక్

## ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ

**నాచారం, మే 21 ( నినాదం న్యూస్ ) :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ ఐజీ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక సరళీకృత విధానాలతో దేశాన్ని బలమైన ఆర్థిక దేశంగా నిలబెట్టారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**అల్వాల్, మే 21(నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు జూన్ 2 లోపు అమలు చేయాలని మే 25 ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి ఎమ్మెల్సీ కోదండరాం గారిని వారి నివాసంలో కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి,మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్కె భూపాల్, టఫ్ ప్రతినిధి భాస్కర్, గ్రేటర్ కన్వీనర్ జగన్ యాదవ్ 1969 విభాగం కన్వీనర్ శివ్ కుమార్ పాల్గొన్నారు.



సంపాదకీయం

### బహిర్గతం చేయరాని


## విషయాలపై వ్యాఖ్యలా?

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకముఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్–పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందందలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి. ముందురోజు కూడా ఈ ఘర్షణ విషయంలో జోక్యం చేసుకోనని చెబుతూ వచ్చిన అమెరికా అంత అకస్మాత్తుగా ఎందుకు కాల్పుల విరమణ జరపాలని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చిందన్నది కూడా ముఖ్యమే. ఇజ్రాయిల్‌ను, రష్యాను ఇలాంటి సందర్భాల్లో ఒత్తిడి చేయలేక పోయింది. తన మాట వినకపోతే వాణిజ్య సంబంధాలు నిలిపివేస్తామని బెదిరించడంతో రెండు దేశాలు దారికి వచ్చాయని స్వయంగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ఇదే సమయంలో పాకిస్తాన్ అణుస్థావరం అని చెబుతున్న కిరానా హిల్స్ వద్ద భారత్ వైమానిక దళం క్షిపణులు ప్రయోగించడంతో అణుధార్మికత లీకేజీ జరగడంతో అమెరికా రంగంలోకి దిగి ఒత్తిడి తెచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది.అయితే, అక్కడ అణుస్థావరం ఉన్నట్లు తమకు తెలియదని, ఆ ప్రాంతంలో అసలు తాము క్షిపణులనే ప్రయోగించలేదని భారత వైమానిక దళాధికారి స్పష్టం చేశారు. కిరానా హిల్స్ లో ఎలాంటి లీకేజీ జరగలేదని 'ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఎమ్జ్గ్÷న్సీచెబుతోంది. అసలు కిరానా హిల్స్‌పై వస్తున్న వార్తలపై పాకిస్తాన్ ఎందుకు మౌనం పాటిస్తోంది? దాయాది దేశం కిరానా హిల్స్ విషయంలో ఏమైనా దాచిపెడుతుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగించ డానికి సిద్ధమవుతుండగా, కట్టడి చేసేందుకు భారత్ క్షిపణి ప్రయోగించిందనే కథనాలు కూడా వెలువడ్డాయి. అణుదాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తాజాగా తేల్చి చెప్పారు. బరోవైపు పాక్ అణుదాడి హెచ్చరికలను ప్రధాని మోడీ కూడా కొట్టిపారేశారు. ఇలాంటి హెచ్చరికలతో భారత్‌ను బెదరించలేదరని అన్నారు. కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వస్త్రాల స్థావరం ఉందని, రెండు దేశాల ఘర్షణ ఆ ప్రాంతానికి ఎక్కడ విస్తరిస్తుందో అన్నభయంతోనే కాల్పుల విరమణ జరిగే విధంగా రెండు దేశాలకు అమెరికా నచ్చచెప్పే ప్రయత్నం చేసిందని భావించాల్సి వస్తుంది. ఆ ప్రయత్నం కూడా రష్యా– ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల మాదిరిగా సుదీర్ఘంగా చర్చలతో కాలయాపన చేయకుండా తక్షణమే అమలులోకి వచ్చే విధంగా ప్రయత్నం జరిగిన్నట్లు స్పష్టం అవుతుంది. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో ఈ ఘర్షణలతో జరిగిన దాడులు, నష్టాల వివరాల గురించి పలువురు ఎంపిలు ప్రశ్నించగా 'జాతీయ భద్రత' దృష్ట్యా అటువంటి వివరాలు వెల్లడించ లేమని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొనడం గమనార్హం. ఏదేమైనా ఇటీవల చోటు చేసుకున్న భారత్ పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ప్రభుత్వ వాదనను విశ్వసించాల్సిందే. ఇందులో ఈకలు పీకాల్సిన పనిలేదు. గతంలో ఇందిర చేసిందే యుద్ధం.,.మోడీ యుద్ధం ఏమీ చేయలేదనడం కూడా సరికాదు. కాంగ్రెస్ నేతలు ఆచితూచి మాట్లాడితే మంచిది. దేశం ముందు అంతా సమానమే. మన భద్రత, సార్వభౌమాధికారం కూడా ముఖ్యమే. ఇలాంటి సమయంలో అనవసర వ్యాఖ్యలు చేసి ప్రపంచం ముందు మనలను మనం చులకన చేసుకోరాదు. ఈ విషయంలో ఖర్గే , రాహుల్ తదితరులు సంయమనం పాటించాలి. అతిగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఉప్పందించే ప్రయత్నం చేయరాదు.

# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

### ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు
### జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం







**న్యూఢిల్లీ, (నినాదం):** దక్షిణాసియాలో కొవిడ్–19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్ట్‌లు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

## కిరానా హిల్స్ అణుస్థావరమా...
# లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా

### ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమానాలు




**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷–తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్తాన్‌కు చెందింది కాకపోవచ్చనీ, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్‌హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడుతున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్లు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.

## రాజీవ్‌గాంధీకి
# కాంగ్రెస్ నేతల నివాళి

**ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారన్న ఖర్గే**
**తండ్రితో జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రాహుల్**





**న్యూఢిల్లీ, (నినాదం):** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్థంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

# చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

### వైఎస్ జగనం సంక్షేమ పథకాలపై కుట్ర
### రేషన్ డోర్ డెలివరీ రద్దు చేయడంపై మండిపడ్డ కారుమూరి




**అమరావతి, (నినాదం):** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైఎస్ జగన్ చేసిన సంస్కరణలను చంద్రబాబు సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవు పలికారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదు. వైఎస్ జగన్ చేసిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణం. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. తాడేపల్లిలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ తెచ్చిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. కానీ, ఆ సంస్కరణలను చంద్రబాబు సర్వనాశనం చేస్తున్నారు. రేషన్ డెలివరీ వాహనాల వ్యవస్థను చంద్రబాబు తొలగించారు. ఈ వాహనాల ద్వారా పేదలకు ఎంతో ఉపయోగం జరిగింది. అలాంటి వ్యవస్థను చంద్రబాబు ఎలా నాశనం చేయగలుగుతున్నారు?. ఎండీయూల తొలగింపు ద్వారా 20వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 2.60 లక్షల మంది వాలంటీర్లను కూడా రోడ్డున పడేశారు.ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తూ రేషన్ బియ్యాన్ని ఆపేయటం ఏంటి?. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ నిలిపేసేందుకు ప్రభుత్వం ఎ÷–లాన్ చేస్తోంది. ఫస్ట్ ఎండీయూ వాహనాలు ఆ తర్వాత డిపోలు తొలగిస్తారు. చంద్రబాబుది శాడిస్టు బుద్ధి. అందుకే ప్రజలను పట్టి పీడిస్తున్నారు. గోదావరి వరదలు, విజయవాడ వరదల సమయంలో ఎండీయూ వాహనాలే ఆదుకున్నాయి. ఎండీయూ వాహనదారులకు మేము అండగా నిలుస్తాం. ఆ వాహనాలను కొనసాగించాల్సిందే. లేకపోతే వైఎస్సార్‌సీపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. ఎండీయూ వాహనాల ద్వారా ఏం అక్రమాలు జరిగాయో ప్రభుత్వం చెప్పాలి?. సీజ్ ద షిప్ ఎపిసోడ్ ఏమైంది?. ఆ కేసులో ఎంత బియ్యం సీజ్ చేశారో ప్రభుత్వం ఎందుకు చెప్పటం లేదు?. జగన్ సంస్కరణలను నాశనం చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని మండిపడ్డారు.

### అమెరికాలో
# దారుణం

**భారత సంతతి వ్యాపారి హత్య**
**తోటి భారతీయుడే హంతకుడు**




**టెక్సాస్, (నినాదం):** అమెరికాలో మరో భారత సంతతికి చెందిన వ్యక్తిని హత్య గురయ్యారు. టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో మరో భారతీయుడు అతన్ని బస్సులో హత్య చేశాడు. హెల్–టెక్ స్టార్టప్ కంపెనీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతికి ( చెందిన అక్షయ్ గుప్తా.. మే 14వ తేదీన ఓ బస్సులో ప్రయాణిస్తుండా.. వెనక కూర్చున్న మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి అతన్ని హతమార్చాడు. అధికారులు వెంటనే స్పందించి గుప్తాను ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయాడు.ఎలాంటి గొడవ జరగకపోయినా.. జరగకపోయినా.. కండేల్ దాడి చేసినట్లు సిసిటివి దృశ్యాల ద్వారా బయటపడింది. వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు అతనికపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అక్షయ్ గుప్తా తన మామలా కనిపించడం వల్లే అతనిని కత్తితో పొడిచానని కండేల్ చెప్పడం గమనార్హం. పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన అక్షయ్ ఇటీవల తన కొత్త ప్రాజెక్టు కోసం మైక్రోసాఫ్ సిఇవొ సత్యనాదెల్లను కలిశారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు.

### రాష్ట్రంలో అరాచక పాలన
# జరుగుతోంది

**రేషన్ డోర్ డెలిరీ ఆపేయడమేమిటి**
**ఎంపి మిథున్ రెడ్డి ఆగ్రహం**



**అనంతపురం,(నినాదం):** రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని,. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర్ఖత్వం అని వైకాపా సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రె అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చుడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొంది.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

# విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

- యోగా మన వారసత్వ ప్రక్రియ
- అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే
- సీఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి, మే21(నినాదం న్యూస్):** యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని.. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేశారు

- జగన్ ప్రభుత్వం నిర్వాకంపై అనగాని విమర్శలు



**బాపట్ల, మే21(నినాదం న్యూస్):** గత జగన్ ప్రభుత్వంలో అప్పులు తెచ్చి వివిధ స్కీమ్‌ల పేరుతో స్కామ్‌లు చేసి వారి జేబులు నింపుకున్నారని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రెవెన్యూ శాఖలో భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. అటవీ, పేదల భూములను దోచుకున్నారని.. వీరందరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అన్నిరకాల దోపిడీ జరిగిందని అన్నారు. మరోసారి అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం లేకుండా వ్యవస్థలన్నీ ప్రక్షాళన చేస్తున్నామని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వానికి ఆర్థికంగా కష్టాలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. పర్టీ కార్యకర్తలు కూడా సంతోషంగా ఉండేలా కచ్చితంగా చూసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. పార్టీ కార్యకర్తలంతా కష్టకాలంలో పార్టీకి రక్షణకవచంలా నిలిచారని అన్నారు. పార్టీ కార్యకర్తల మనస్సుల్లో ఎప్పుడూ తనకు స్థానం ఉండాలనేది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలే తన కుటుంబ సభ్యులని.. వారి తర్వాతే తనకు ఎవరైనా అని ఉద్ఘాటించారు. కార్యకర్తలను మించి తనకెవ్వరూ ఆత్మీయులు లేరని చెప్పారు. కూటమిలో ఉన్న పార్టీల్లోని కార్యకర్తలకూ ఏదోక సమయంలో తప్పకుండా అవకాశం వస్తుందని, ప్రతి ఒక్కరినీ బాగా చూసుకునే బాధ్యత తమదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ముందు రేపల్లే ప్రాంత అభివృద్ధి ముఖ్యమని.. ఆ తర్వాత పార్టీ కార్యకర్తల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చాలని కోరారు. కుప్పం, మంగళగిరి, పిఠాపురం నియోజకవర్గాల మాదిరిగా తన నియోజకవర్గం గురించి కూడా అందరూ మాట్లాడుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కోసం టీడీపీ పని చేస్తుందని అన్నారు. పల్నాడులో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చామని గుర్తుచేశారు. మన గ్రామాన్ని, మన నియోజకవర్గాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసి పనిచేద్దామని మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు.

# ఏపీకి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత






- డిప్యూటీ సీఎం పవన్ సమక్షంలో అప్పగింత కార్యక్రమం
- పంటపొలాలను, రైతులను కాపాడడమే లక్ష్యం
- డిప్యూటీ సీఎం పవన్


**బెంగళూరు, మే21(నినాదం న్యూస్):** కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చాయి. ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు. కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికి వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా.. వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియన ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

## సిరాజ్ గ్యాంగ్ టార్గెట్ వాళ్లే..

- ఉగ్రకుట్ర భగ్నం కేసులో సంచలన విషయాలు





**విజయనగరం, మే21(నినాదం న్యూస్):** విజయనగరం ఉగ్ర కుట్రను పోలీసులు భగ్నం చేసి సిరాజ్, సమీర్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అయితే కేసు దర్యాప్తులో పెను సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్‌ఎస్‌ఎస్ నేతలను సిరాజ్ గ్యాంగ్ టార్గెట్ చేసినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. సిరిజ్-సమీర్ మధ్య సిగ్నల్ యాప్, ఇన్ స్టా చాటింగ్ సాగినట్లు పోలీసులు గుర్తించారు. పేలుడు పదార్థాల తయారీ ల్యాబ్ ఏర్పాటుకు ప్లాన్ చేసిన సిరాజ్, సమీర్ లారెట్ లాంచర్ల తయారీ పై తెలుసుకున్నట్లు తేలింది. జేసీబీలు, మసీదులపైకి వస్తే దాడి చేయాలని ప్లాన్ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు వాళ్లిద్దరి బ్యాంకు లాకర్లను పోలీసులు ఓపెన్ చేయనున్నారు. మరోవైపు 3 సార్లు సౌదీ వెళ్లిన సిరాజ్.. అక్కడ ఉగ్రవాద పెడలర్స్‌ను కలిశాడు. ఇక సిరాజ్ పాస్ పోర్టులో ఏ దేశం వెళ్లినట్లు కూడా స్టాంపింగ్ లేదు. ఏ పాస్ పోర్టుపై ఇతర దేశాలకు వెళ్లాడనేదానిపై పోలీసులు దృష్టి పెట్టారు.త్వరలోనే ఆ విషయాలు సైతం తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దర్యాప్తులో ఎలాంటి విషయాలు బయటకు వస్తోయో చూడాలి.

## జీవితాంతం అండగా ఉంటా..

- బాలకోటిరెడ్డి కుటుంబానికి లోకేశ్ భరోసా



**అమరావతి, మే21(నినాదం న్యూస్):** జీవితాంతం అండగా ఉంటానని టీడీపీ మాజీ ఎంపీపీ వెన్నా మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటి రెడ్డి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో బాలకోటిరెడ్డి హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే ఆయన కుటుంబాన్ని ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని పరామర్శించారు. టీడీపీ కార్యకర్తల బాధ్యతను తాను తీసుకుంటానని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తాను పెద్ద కొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బాల కోటిరెడ్డి 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేశారని, ఓర్వలేని కొంతమంది వైసీపీ మూకలు.. బాలకోటిరెడ్డి నిద్రిస్తుండగా తుపాకీతో కాల్చి చంపారని మండిపడ్డారు. బాలకోటిరెడ్డికి ప్రాణహానీ ముందుగానే చెప్పినా పోలీసులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక నుంచి కార్యకర్తలను నేరుగా కలుసుకుంటానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర

- యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం
- నున్నమిఘాట్‌లో ప్రత్యేకంగా యోగాసనాలు ప్రారంభించిన ప్రత్యేక కార్యదర్శి టి. కృష్ణబాబు

**విజయవాడ, మే21(నినాదం న్యూస్):** సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారం దిశగా ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార, జనజాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. బుధవారం కృష్ణానదీ తీరాన హరిత బెరం పార్కు-పున్నమిఘాట్‌లో ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఇందులో వివిధ శాఖల అధికారులు, యోగా ఔత్సాహికులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొనగా యోగా ట్రైనర్ రామాంజనేయులు యోగా ప్రయోజనాలతో పాటు పతంజలి యోగ సూత్రాలను వివరించి, యోగాభ్యస నాలు చేయించారు. అనంతరం కృష్ణబాబు మాట్లాడుతూ భారతీయ వారసత్వ, ప్రాచీన సంపదను అందరికీ అందించాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధానమంత్రి చొరవ కారణంగా ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని రానున్నట్లు తెలిపారు. యోగా ప్రయోజనాలపై అవగాహన పెంపొందించుకొని, జీవితాంతం ప్రజలు తమ జీవన మార్గంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనరతో నెలరోజుల పాటు ఊరూవాడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దాదాపు రెండు కోట్ల మంది ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వనున్నామని.. వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నామని కృష్ణబాబు తెలిపారు. శిక్షణ పొందిన వారిద్వారా ప్రతి గ్రామంలో, వార్డులో ప్రజలకు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్‌కు వీలుగా ప్రత్యేక యాప్‌ను రూపొందించడం జరిగిందని, పోర్టల్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో కనీసం నాలుగు పర్యాటక ప్రాంతాల్లో రాష్ట్రం



మొత్తంమీద దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. థీమ్ ఆధారిత కార్యక్రమాలతో ప్రతి వర్గానికి యోగాను చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని కృష్ణబాబు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర సాకారం దిశగా యోగాంధ్ర ఓ గొప్ప ముందడుగు అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యాచరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. బాపూ మ్యూజియం, కొండపల్లి ఖిల్లా, గాంధీ హిల్ వంటి చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ప్రతిఒక్కరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా యోగా విశిష్టతను రాష్ట్రం నలుమూలలా వ్యాప్తి చెందేలా యోగాంధ్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే మనం చేసే ప్రతి పని ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. యోగాతో జీవనశైలిని మార్చుకొని ఒత్తిడిని దూరం చేసుకొని ఆనందమయ జీవితాన్ని పొందుదామని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడం సవాలుగా మారిందని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించి, రోజువారీ జీవితంలో వెలుగులు నింపుకునేందుకు ప్రతిఒక్కరూ రోజూ కనీసం అరగంట యోగాభ్యసనాలు, ధ్యానం చేయాలని విజయవాడ మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం సూచించారు. యోగాంధ్రలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక అవగాహన, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేశవరావు మృతి వార్తలు అవాస్తవం

- ఏపీ పౌరహక్కుల సంఘం

**అమరావతి, మే21(నినాదం న్యూస్):** మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న మృతిపై వస్తున్న వార్తలను ఏపీ పౌరహక్కుల సంఘం ఖండించింది. ఆయన క్షేమంగా ఉన్నారని, ఎన్కౌంటర్లో గంగన్న చనిపోయారని వస్తున్న వార్తలు అవాస్తవం అని ప్రకటించింది. ఈ మేరకు ఏపీ పౌరహక్కుల సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. అయితే ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌లో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మృతుల్లో మావోయిస్ట్ పార్టీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావు కూడా ఉన్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. అందుకు సంబంధించిన ఫోటో కూడా బయటికి వచ్చింది.

RELIANCE Asset Reconstruction

**రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 11వ అంతస్తు, నార్త్ సైడ్, ఆర్-టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి: 400063.

**సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)తో చదువబడు రూల్ 6(2) ను చూడుము)**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)లోని నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/ కుదవ పెట్టబడిన చర/స్థిరాస్తులను, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనం చేసుకున్నారు.
రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ 29.03.2019 మరియు 29.03.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని అనుసరించి, మీ రుణ ఖాతాల యొక్క ఆర్థిక ఆస్తులు/అప్పులను దాని హక్కు, టైటిల్ మరియు వడ్డీతో పాటు రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (RARC)కి అనుకూలముగా ఉండే సెక్యూరిటీలను కేటాయించింది. RARC 059 (RHDFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీ పేర్కొన్న అసైన్‌మెంట్ కారణంగా, మేము మీ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మారాము మరియు మొత్తం ఒప్పంద బకాయిలను తిరిగి పొందేందుకు చట్టబద్ధంగా అర్హత కలిగి ఉన్నాము.
కాబట్టి, రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, దిగువ తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి RARC 059 (RHDFCL HL) ట్రస్ట్ మరియు RARC 080 (RHDFCL HL) ట్రస్ట్ యొక్క ట్రస్టీగా రిలయన్స్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి రావల్సిన సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం + తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తనఖా పెట్టబడిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదికన 19.06.2025న ఇ-వేలం ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయించబడుతుందని మీకు 15 రోజుల నోటీసును అందజేస్తున్నారు. రిజర్వ్ ధర మరియు బయానా క్రింది విధంగా ఉన్నాయి:
**తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ:**

| లాట్ నెం. | రుణగ్రహీత పేరు, ఆస్తి వివరాలు, డిమాండ్ నోటీస్ తేది మరియు స్వాధీనత తేది | రిజర్వు ధర బయానా |
|---|---|---|
| | **RARC 059 (RHDFCL HL) Trust** | |
| 1 | **వెంకటహరచంద్రరవి కుమార్ చౌదరి అరికట్ల తండ్రి రామానాయుడు** మరియు సునీల అరికట్ల ఇరువురి నివాసం: నెం. 4-4-81/ఎ, చంద్రమౌళినగర్ ఫస్ట్ లైన్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్- 522006, మరియు: ఇంటి నం.5-25-17, ఫ్లాట్ నెం. 4, మూడవ అంతస్తు, గండికోట అపార్ట్‌మెంట్స్, వార్డ్ నం.5, బ్లాక్-25, గుంటూరు గ్రామం, సర్వే నెం.610 & 611, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **ఆస్తి:** ఆంధ్రప్రదేశ్ 522006, గుంటూరు, సర్వే నెం. 610 & 611, గుంటూరు గ్రామం, బ్లాక్ 25, వార్డు నెంబర్ 5, గండికోట అపార్ట్మెంట్స్ గా పిలవబడే అపార్ట్మెంటులోని 4 అంతస్తులో ఫ్లాట్ నెం. 4, ఇంటి నెం. 5-25-17 యావదాస్తి (విస్తీర్ణం సుమారు 25 చదరపు గజాలు). సరిహద్దులు: తూర్పు: ఓపెన్ ఏరియా, పడమర: ఓపెన్ ఏరియా, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ ఏరియా. **డిమాండ్ నోటీసు:** 13.06.2018 నాటికి రూ. 42,65,268.57/- (రూపాయలు నలభై రెండు లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై ఎనిమిది మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & ఖర్చులు. **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ:** 19.11.2024 | Rs. 34,83,000/- Rs. 3,48,300/- |
| | **RARC 080 (RHDFCL HL) Trust** | |
| 1 | **కోటేశ్వరరావు మోర్ల తండ్రి ఎం.వసంతరావు,** హైటెక్ రెస్టారెంట్ వద్ద 2/100, పద్మటూరు, బాపట్ల మెయిన్ రోడ్, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్- 522256 మరియు రజనీ మోర్ల నివాసం: ఆర్ఎస్ నెం.42/10, డిఎన్‌డి. 7-78, భట్టిప్రోలు గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. **ఆస్తి:** ఆంధ్రప్రదేశ్- 522256, గుంటూరు జిల్లా, భట్టిప్రోలు గ్రామం వద్ద ఉన్న సర్వే నం. 424/10, డోర్ నెం. 7-78 లో 129 చ.గ.లు లేదా 160.53 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. సరిహద్దులు- తూర్పు: పంచాయతీ బజార్, పడమర: మారుటోరు రామారావు స్థలం, ఉత్తరం: వస్త్రియా ఆర్యవైశ్య కళామండపం స్థలం, దక్షిణం: సల్లపాటి శ్రీమన్నారాయణ స్థలం. **డిమాండ్ నోటీసు:** 22.12.2021 నాటికి రూ.16,95,519.31/- (రూపాయిలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల పంతొమ్మిది మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & ఖర్చులు. **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ:** 20.11.2024 | Rs. 20,12,725/- Rs. 2,02,273/- |
| 2 | ప్రవీణ్ బొడ్డు S/D/W/O బి.చంద్ర బోస్ నివాసం: డివిజ హాలిడేస్, ఫ్లాట్ నెం. జిఎఫ్ 1/బి, సత్య అపార్ట్‌మెంట్, మొగల్‌రాజపురం విజయవాడ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 మరియు పద్మజ బొడ్డు నివాసం: 3-179, తోట బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర, అత్తూర్ గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 మరియు మెడికల్ ఆఫీసర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పెద్దఅవుటపల్లి గన్నవరం, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521241 మరియు ఆర్ఎస్ నెం. 1/2, ఫ్లాట్ నెం.32, ఫ్లాట్ నెం 1, చిట్టినేని రెసిడెన్సీ, రెండవ అంతస్తు, విద్యా నగర్, బుద్ధవరం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ **ఆస్తి: ఐటం నం 1:** కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామ పంచాయతీ ఏరియా, దవాజిగూడెం గ్రామం, బుద్ధవరం శివారు, దవాజిగూడెం, ఆర్.ఎస్.నెం. 1/2 వద్ద ఉన్న గ్రూప్ హౌస్‌తో నిర్మించబడుతున్న 440 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణము గల ఉత్తరం వైపున 440 చ.గ.లలలో 220.0 చ.గ.ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: ఫ్లాట్ నెం: 32 మరియు దుగ్గిరాల రాజబాబు సైట్ 66-8 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్ 29-9 అడుగులు, పడమర: ఫ్లాట్ నెం: 31 బి మరియు బి. లింగేశ్వరరావు ఆస్తి 66-8 అడుగులు, ఉత్తరం: చలసాని శ్రీరామరావు మరియు ఇతరుల ఆస్తి 29-9 అడుగులు & **ఐటమ్ నెం.2:-** ఐటం నెం.2లో ఏర్పడిన 130.0 చ.అ.ల పార్కింగ్ ఏరియా + 100 చ.అ.ల కామన్ ఏరియా + 850.0 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.1లో అనిర్దేశిత ఉమ్మడి హక్కులతో 36.0 చ.గ.లు లేదా 30.09 చ.మీ.ల విస్తీర్ణము గల ఐటం నెం.1లో ఏర్పడిన చిట్టినేని రెసిడెన్సీ పేరుతో నిర్మించబడుతున్న గ్రూప్ హౌస్‌లోని 220.0 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణము. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: స్టైయిర్‌కేస్. డిమాండ్ నోటీసు: 17.02.2022 నాటికి రూ.29,43,283.51/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల ఎనభై మూడు మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) + భవిష్య వడ్డీ & వ్యయాలు. **నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ: 02.08.2024** | Rs. 20,56,874/- Rs. 2,05,687/- |

**ఆస్తి తనిఖీ : 17.06.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు.**
**బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ : 18.06.2025న సాయంత్రం 5.00 గంటల వరకు**
**ఇ-వేలం తేదీ : 19.06.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల మధ్య ప్రతి 5 నిమిషాల పొడిగింపుతో**

**అమ్మకం యొక్క నియమ నిబంధనలు:** 1. ఆస్తి రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించబడదు మరియు అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్‌గా RARC ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది. 2. ఇ-వేలం ఫ్లాట్ నెం 68 గుర్గావ్ హర్యానా పిన్ కోడ్ 122003 వద్ద మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. 3. ఈ-వేలంలో పాల్గొనే ముందు, కాగోరు బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ ఐడిని కలిగి ఉండాలి మరియు www.bankeauctions.com పోర్టల్‌లో వారి పేర్లను నమోదు చేసుకోవాలి మరియు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి వారి యూజర్ ఐడిని మరియు పాస్‌వర్డ్‌ను పొంది ఉండాలి. 4. కాగోరు బిడ్డర్లు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలము పై ఆన్‌లైన్ ట్రైనింగ్‌ను వినియోగించుకోవచ్చును. (సంప్రదింపు వ్యక్తి: శ్రీ ధరణి కృష్ణ మొబైల్ నెం. +91 9948182222, Delhi@c1india.com or Support@bankeauctions.com (హెల్ప్‌లైన్ నంబర్ 7291981124,25,26). 5. RARC 059 (RHDFCL HL) Trust, ఆస్తి కొరకు బయానాను కరెంట్ అకౌంట్ నం. 6742557088 బ్యాంక్ పేరు: ఇండియన్ బ్యాంక్, బ్రాంచ్: శాంటక్రూజ్ వెస్ట్ బ్రాంచ్ ముంబై, 400054, లబ్ధిదారుని పేరు: RARC 059 (RHDFCL HL) Trust, IFSC Code: IDIB000S010 కు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా డిపాజిట్ చేయవలెను. బయానా నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్ట్‌లు అంగీకరించబడవు. 6. RARC 080 (RHDFCL HL) Trust ఆస్తి కొరకు బయానాను కరెంట్ అకౌంట్ నం. 122505002146 బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: వీర దేశాయ్ బ్రాంచ్ ముంబై, 400058, లబ్ధిదారుని పేరు: RARC 080 (RHDFCL HL) Trust, IFSC Code: ICIC0001225 కు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా డిపాజిట్ చేయవలెను. బయానా నిమిత్తం చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్ట్‌లు అంగీకరించబడవు. 7. రిజర్వ్ ధర మరియు/లేదా బయానా లేని బిడ్‌లు ఆమోదించబడవు. బిడ్డర్లు వారి తదుపరి బిడ్ మొత్తాన్ని లాట్ ప్రకారం రూ. 5000 గుణాంకాలలో మెరుగుపరుచుకోవచ్చును. 8. విజయవంతమైన బిడ్డరు ప్రకటించిన వెంటనే అమ్మకపు ధర (బయానాతో సహా) 15 రోజులలోపు బిడ్ మొత్తం/విక్రయ ధరలో 25%ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. విజయవంతమైన బిడ్డర్ యొక్క ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా బిడ్ మొత్తం/అమ్మకంపు ధరలోని మిగిలిన 75% ను విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేయవలెను. 9. పైన పేర్కొన్న విధంగా విక్రయ ధరను డిపాజిట్ చేయడంలో విజయవంతమైన బిడ్డర్ విఫలమైతే, బయానాతో సహా అన్ని డిపాజిట్లు జప్తు చేయబడతాయి. 10. ఏడు రోజులలోపు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియ ముగిసిన తర్వాత, విజయవంతం కాని బిడ్డర్ల బయానా మొత్తం వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది. 11. అధీకృత అధికారి ఇచ్చిన వివరాలు అతని జ్ఞానం, నమ్మకం మరియు రికార్డుల మేరకు పేర్కొనబడ్డాయి. అధీకృత అధికారి ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా విస్మరణ మొదలైన వాటికి బాధ్యత వహించరు. 12. ఎటువంటి కారణములు తెలుపకనే లేదా ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏదేని మార్పు లేదా అమ్మకమును నిలిపివేయుట/వాయిదావేయుట/రద్దు చేయుట/ లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించడానికి దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ ఉంటుంది. 13. బిడ్డర్లు ఆస్తి పై ఛార్జీలు/తాకట్టు రుణభారాలు/చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి వివేకవంతమైన విచారణలు చేయాలి మరియు వారి బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణము, నాణ్యత గురించి వారంతరట వారే తృప్తి చెందవలెను. ఆన్‌లైన్ బిడ్‌ను దాఖలు చేసిన తర్వాత ఆస్తి పై చార్జీలు, తాకట్టు రుణభారాలు మరియు ఏదైనా ఇతర విషయాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 14. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం, ఈ నోటీసు తేదీ నాటికి ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు గురించి దిగువ సంతకందారు వద్ద ఎటువంటి సమాచారం లేదు. 15. ఆస్తి యొక్క అమ్మకము పై స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ రుసుములతో సహా చట్టబద్ధం లేదా చట్టయేతర ఆస్తిపై ఏదైనా వైఫల్యాలు, బకాయిలు, పన్నులు, VAT, TDS, GST ఛార్జీలను కొనుగోలుదారు మాత్రమే భరించాలి. ఏదైనా ఇతర సమాచారం కొరకు, 18001039711/18602664111/18003099711పై సంప్రదించవచ్చు.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల నోటీసు**
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఇ-వేలానికి ముందు ఇప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడతారు, విఫలమైనచో పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి యొక్క ఈ-వేలం నిర్వహించబడుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/వ్యయాలతో రాబట్టుకోబడును. వేలం కొరకు నిర్ణయించిన తేదీలో వేలం అమ్మకంలో బిడ్ అందుకోని పక్షంలో, ఏదైనా కాగోరు కొనుగోలుదారుకు పైన నిర్ణయించిన రిజర్వ్ ధరపై లేదా అంతకంటే ఎక్కువ ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని విక్రయించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు స్వేచ్ఛ ఉంటుంది. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనత సమయంలో తయారు చేయబడిన పంచనామా/ఇన్వెంటరీ రిపోర్ట్ ప్రకారం తిరిగి స్వాధీనము చేసుకున్న ఆస్తిలో ఏదైనా వస్తువులు ఉన్నచో అన్ని గృహోపకరణాలను/వ్యక్తిగత వస్తువులను తీసివేయుట/తొలగించవల్సిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులు కోరబడుతున్నారు. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులను బదిలీ చేయడంలో విఫలమైతే, రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల బాధ్యతలు & నష్టపూచీ పై కంపెనీ వాటిని "ఎక్కడ ఎలా ఉందో "అక్కడ అలాగే" మరియు అక్కడ ఏమున్నదో అదే & అక్కడ ఏది ఉంటే అదే దానిపై తీసివేయడానికి/బదిలీ చేయడానికి/ తొలగించడానికి ముందుకు సాగెదరు. ఇందుకు సంబంధించి ఏదేని పార్టీచే లేవనెత్తిన క్లెయిమ్‌కు కంపెనీ బాధ్యత వహించదు.
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేదీ: 22.05.2025
అధీకృత అధికారి
రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

గమనిక: SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఏదైనా డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తం ఏదైనా ఉంటే విడిపించుకొను/సెటిల్‌మెంట్ సమయంలో చెల్లించాల్సిన బకాయిలను నిర్ధారించడం కొరకు లెక్కించబడును.

## ప్రాణ త్యాగానికైనా సిద్ధం..

- షర్మిల సంచలన ప్రకటన



**అమరావతి, మే21(నినాదం న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సీరియస్ కామెంట్స్ చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం' అని షర్మిల సంచలన ప్రకటన చేశారు. 'ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో స్టీల్ ప్లాంట్ స్థాపించబడింది. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్ లాభాల్లో ఉండేది. బీజేపీ ప్రభుత్వం రాగానే నష్టాలు అంటూ అందరినీ మోసం చేస్తున్నారు. ప్లాంట్ అభివృద్ధికి రూ.11వేల కోట్లు ఇచ్చినట్లు కేంద్రం చేసిన ప్రకటనలు అన్నీ పచ్చి అబద్ధం. ఇచ్చినట్లే ఇచ్చి రూ.8వేల కోట్లు బ్యాంక్ రుణాల కింద వెనక్కి తీసుకున్నారు. మరో రూ.3వేల కోట్లు ఇవ్వాలంటే 5వేల మంది ఉద్యోగులను తొలగించాలని కండిషన్ పెట్టారు. స్టీల్ ప్లాంట్ నిర్వీర్యం చేసి అదానీకి అప్పగించాలని అనుకుంటున్నారు. అయినా కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ఇది న్యాయమా? ప్రధాని మోడీకి మీరు ఊడిగం చేస్తున్నారా?' అని షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.

## బుకాయింపు రాజకీయాలకు శ్రీకారం..

- జగన్‌కు మాస్ వార్నింగ్



**అమరావతి, మే21(నినాదం న్యూస్):** ఏపీలో బుకాయింపు రాజకీయాలకు వైసీపీ నేతలు తెర తీశారు.గత ఐదేళ్లలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే బుకాయింపు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన తప్పులను వెతికి మరీ ఎద్దేవా చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ సైతం బుకాయింపు రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. జగన్‌పై తాజాగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని ఫైర్ అయ్యారు. స్కాములతో జగన్ ఏపీ పరువు తీసిన వ్యక్తి అని కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత ఐదేళ్లలో జరిగిన స్కాములన్నీ బయటకు వస్తుండటంతో వైఎస్ జగన్ బుకాయింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారులను మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ చేసిన పోరాటం వల్లే ఓఎంసీ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి శిక్షపడిందని కొల్లు వ్యాఖ్యానించారు.

## నూతన వధూవరును ఆశీర్వదించిన మాజీ సర్పంచ్



**ఖమ్మం,మే 21(నినాదం):** నూతన వధువరులను ఆశీర్వదించిన సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ తదితరులు :-రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో ఉష- పవన్ ల పెళ్లి బుధవారం ఘనంగా జరిగింది, ఈసందర్భంగా బిఆర్ ఎస్ గ్రామ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, రామయ్య గారు తూము రమనర్సయ్య పార్టీ అధ్యక్షులు నంద,లాలు లాల్ సింగ్ సైదా రమేష్ తదితరులు హాజరై అక్షింతలు వేసి నూతనవదు వరులను ఆశీర్వదించారు.

## రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ



**ఖమ్మం,మే 21(నినాదం):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో కంప్యూటరైజేషన్, టెలీ కమ్యూనికేషన్స్ విప్లవానికి ఆద్యులని, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని.. ఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకున్నారు.

## అనాధ మృతదేహాన్ని మార్చురికి తరలించిన అన్నం సేవ సభ్యులు




**ఖమ్మం,మే 21(నినాదం):** అనాధ మృతదేహాన్ని అన్నం సేవా సంస్థ సభ్యులు ఖమ్మం మార్చురికి తరలించారు. మంగళవారం ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని పాపడపల్లి రైల్వే స్టేషన్ దగ్గర గుర్తు తెలియని 30 సంవత్సరాల యువకుడు రైలు నుండి జారిపడి మృతి చెందినాడు మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు ఖమ్మం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కర్రీ శ్రీనివాసరావు సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు ఖమ్మం నుండి చేరుకొని పోలీసుల పంచనామా అనంతరం మృతదేహాన్ని పాపడపల్లి రైల్వే స్టేషన్ దగ్గర నుండి రైల్వే పోలీసులు ప్రజల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గొట్టుముక్కల గ్రామపంచాయతీ కార్యదర్శి కటకం మోహన్ రూ. 18000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన ముప్పిడి రాజేందర్ తన స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి అనుమతి కోసం గ్రామ పంచాయతీకి వెళ్లాడు. గ్రామ పంచాయతి కార్యదర్శి కటకం మోహన్ ఇల్లు నిర్మాణ అనుమతికి డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో ఏసీబీ అధికారులు వలపన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కటకం మోహన్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



**ఖమ్మం మే 21(నినాదం):** ఖమ్మం జిల్లా జడ్జిని జిల్లా కలెక్టర్ ముజుముల్లా కార్ మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం ఖమ్మం జిల్లా కోర్టు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్‌ని, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పలు న్యాయ సంబంధిత విషయాలపై చర్చించారు.

## పండితాపురంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,మే 21(నినాదం):** భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితా పురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశ%శ% వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబుదూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య బండి ఉపేందర్, ధరావత్ లాలు ధరావత్ రవి, బాదావత్ బాబురావు, మేకల సాయి, నాగేంద్రబాబు, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- మొలుగుమాడులో పైలెట్ భూ సర్వే ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, మే21(నినాదం):** భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం -2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు. గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో పెడుతుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్‌గాంధీ

- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం న్యూస్) :** దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ నిలిచిపోతారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని కాంగ్రెస్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వినాయక్ నగర లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త అని, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనదక్షులు అని తెలిపారవు. జాతీయ విద్య విధానం అమలు చేసి దేశాన్ని ముందుకు నడిపిన విద్యావేత్త అని కొనియాడారు. 40 ఏళ్ల వయసులోనే దేశానికి ప్రధాని అయిన గొప్ప నేత అని, దేశ మొదటి ప్రధాని నెహ్రూ మనుమడిల, ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడిగా గొప్ప పేరు ఆయనకు ఉంది అని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి ఐదేళ్ల పాటు ఆయన సేవలు అందిస్తూ అభివృద్ధి చేశారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అటల్ బిహారి వాజ్పేయ్ ఆరోగ్యం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక "సహాయం మంజూరు చేసిన చరిత్ర రాజీవ్ గాంధీదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,డీసీసీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మాజీ పిసిసి కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు గోపి,రాష్ట్ర ఎన్ఎస్యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,పోల ఉష,పుప్పాల విజయ,సుభాష్ జాదవ్,సలీం, అవిన్,సంగెం సాయిలు,యెండల కిషన్,నికిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార విప్లవ పితామహుడు రాజీవ్‌గాంధీ

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



**ఖమ్మం,మే 21(నినాదం):** సమాచార విప్లవ పితామహుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణానంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని,ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు.మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మదూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్న, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం

- బిజెపి శ్రేణులకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచన



**ఖమ్మం,మే 21(నినాదం):** ఆపరేషన్ సిందూర్ విజయవంత మైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాల కతీతంగా సంబురాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకుల్కెనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి



**వైరా, మే 21 (నినాదం న్యూస్):** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పలువురు రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, కట్ల రంగారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు పాలేటి నరసింహారావు, పణితి శ్రీను, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఆది ఆనందరావు, ధర్నా రాజశేఖర్, సంగెపు వెంకన్న, పువ్వాళ్ళ రాము, కన్నెగంటి నగేష్, కొమరనేని కిరణ్, నారా పోగు రవి, సయ్యద్ అన్వర్, వెంగళ కృష్ణ, మెరుగు వెంకటి, బత్తుల నాగరాజు, బండారు తిరుపతిరావు, ఏదునూరి చిన్న కోటయ్య, వన్నవరపు కొండలు, కర్లకంటి రాజా, చింటూ, తదితర పాల్గొన్నారు.

## చత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తత

- భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీసులు తనిఖీలు



**మణుగూరు, మే 21 (నినాదం న్యూస్):** ఛత్తీస్గడ్ రాష్ట్రంలో అడవుల్లో నారాయణపురం సరిహద్దు ప్రాంతాల్లో బుధవారం భారీ ఎన్కౌంటర్ జరిగిన నేపథ్యంలో, పెద్ద ఎత్తులో మావోయిస్టు లు మృతి చెందిన సంఘటన యావత్ దేశాన్ని కుదిపివేసింది. ఈ ఎన్కౌంటర్లో సిపిఐ మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శి నంబాలకేశ్వరరావు అలియాస్ బసవరాజు మృతి చెందడంతో తెలంగాణ చత్తీస్గడ్ పోలీసులు భారీ ఎత్తులో కూలింగ్ నిర్వహిస్తున్నారు. దీనికి అనుగుణంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న గోదావరి పరివాహక ప్రాంతాలైన మణుగూరు అశ్వాపురం పినపాక మంగపేట ఎటునాగారం సరిహద్దు ప్రాంతాల్లో సిఆర్పిఎఫ్ గ్రే హౌండ్స్ పోలీసులు భారీ ఎత్తులో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఎన్కౌంటర్లో గాయపడ్డ మావోయిస్టు తప్పించుకునే అవకాశం ఉండడంతో సరిహద్దు ప్రాంతాలైన మణుగూరు ఎటునాగారం మంగపేట ఏరియాలో పోలీసులు ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. చత్తీస్గడ్ రాష్ట్రానికి సంతనే ఉన్న గోదావరి నదీ పరివాహక ప్రాంతాలను గ్రేహౌండ్స్ పోలీసులు జల్లెడ పడుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో తిరిగే వాహనాలను గ్రే హౌండ్స్ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో మావోయిస్టులు సంచరించే ప్రాంతాల్లోముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చతిస్గడ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి మావోయిస్టులు రాకుండా సరిహద్దు ప్రాంతాల ను మూసివేశారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులను మాజీ మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. చతిస్గడ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్కౌంటర్ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో ఉధృత పరిస్థితి నెలకొని ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. జరిగిన ఎన్కౌంటర్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు ఉన్నట్లు సమాచారం రావడంతో వాళ్ల కుటుంబ సభ్యులలో ఆందోళన మొదలైంది. మావోయిస్టు కదిలికలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఇంటిలిజెంట్ టాస్కోర్స్ తరాలు రంగంలో దిగినట్లు సమాచారం. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో సర్వే నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతి కార్య చర్యలకు మావోయిస్టులు పూనుకునే అవకాశం ఉండడంతో గట్టినిగాను ఏర్పాటు చేశారు.

## వాసవీ వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నేరేడుచర్ల, మే21(నినాదం న్యూస్):** వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణం లో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద బుధవారం జూలూరు అశోక్ ధర్మపత్ని రజిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా చల్లటి మంచినీరు,మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం వాసవి వనిత క్లబ్బు ల ఆధ్వర్యంలో సన్మానం చేశారు.
ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్,డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీప్రసన్న,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షులు ఐతా కృష్ణ సుమంత్,సెక్రటరీ వాసు,ట్రెజరర్ రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు గర్నె జ్యోతి,సెక్రటరీ చెరుకు కవిత,తాళ్లూరు శ్రీనివాస్,నోముల రామారావు,ఓరుగంటి శ్రీనివాస్,అనిల్,చందా కిషన్,లక్ష్మణ్,బాల వెంకటేశ్వర్లు,అంబటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోకా రామస్వామికి చిత్ర కళామిత్ర అవార్డు



**నర్సంపేట, మే 21(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమి,చిత్ర కారుడు అయిన గోకా రామస్వామి కి చిత్ర కళామిత్ర అవార్డు కు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కోనసీమ, అమలాపురం లో జరిగిన 35 వ జాతీయ చిత్ర కళా ప్రదర్శనలో గోకా రామస్వామి చెక్కిన శిల్పాలకు ఆంధ్రప్రదేశ్ ఎం.ఏల్.ఏ. మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప చిత్ర కళా మిత్ర గురువారం అవార్డు తో సన్మానించారు. ఈ చిత్ర కళా ప్రదర్శన లో వివిధ రాష్ట్రాల నుండి 100 మంది కళాకారులు పాల్గొన్నారు. గోకా చెక్కిన శిల్పాలు సందేశాత్మకంగా ఉన్నాయని సంస్థ వ్యవస్థాపకులు కొరసాల సీతారామస్వామి కొనియాడారు. రాష్ట్ర పతి, ప్రధాన మంత్రుల ప్రశంసలు పొందిన గోకా రామస్వామి యునెస్కో, న్యూ ఢిల్లీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పొయ్యిలోకి వెళ్లే కర్రలను మూర్తులుగా చిత్ర కళతో తయారు చేస్తున్న తెలంగాణా రాష్ట్రానికి చెందిన రామస్వామి అభినందనీయులని కార్యక్రమానికి వచ్చిన ఆహుతులు కొనియాడారు.

## మరిపెడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి



**డోర్నకల్/మరిపెడ మే 21(నినాదం న్యూస్):** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది.రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న మరిపెడలో తిరంగా యాత్ర

- పార్టీల అతీతంగా తిరంగా యాత్రలో పాల్గొని విజయవంతం చేయండి
- కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు



**డోర్నకల్/మరిపెడ మే 21(నినాదం న్యూస్):** ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయిన సందర్భంగా బిజెపి చేపట్టిన తిరంగ యాత్ర ఈనెల 23న మరిపెడ పట్టణ కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు ప్రభుత్వ అతిథి గృహంలో మీడియా సమావేశంలో తెలిపారు.అనంతరం మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో భారత్ సైన్యం పాకిస్తాన్,పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన విషయం మనకు తెలిసిందేనని అన్నారు. పాకిస్తాన్ లో టెర్రరిజాన్ని పూర్తిగా అంతం చేస్తేనే భారత్ వాణిజ్య కార్యక్రమాలను పాక్ తో కొనసాగుతుందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పారని కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు అన్నారు.ఈ యాత్రలో అధికారులు,సైనిక అధికారులు,రక్షణ సిబ్బంది,కళాకారులు,బిజెపి నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నట్లు వారు వెల్లడించారు. జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశభక్తి నినాదాలు సైన్యానికి మద్దతుగా కార్యక్రమాలు జరుపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంగాధర్,బిజెపి నాయకురాలు గాదె ఉష రెడ్డి,బిజెపి నాయకులు జగన్ నాయక్ పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో 38 మేకలు మృతి



**కోదాడ(రూరల్), మే 21 (నినాదం న్యూస్):** మూడుచోట్ల పిడుగుపాటు కారణంగా రెండు చోట్ల 38 మేకలు మృత్యువాత పడగా మరోచోట విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిన ఘటన కోదాడ రూరల్ పరిధిలోని నల్లబండగూడెం ,కాపుగల్లు, కూచిపూడి గ్రామాలలో చోటుచేసుకుంది. ఎమ్మార్వో వాజిద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.... నల్ల బండ గూడెం గ్రామానికి చెందిన బడుగుల లక్ష్మణ్ మేకలు మేపుతున్నారు. బారి వర్షం పడుతున్న క్రమంలో గ్రామ శివారులోని ముంద్ర వెంకట్రావు పొలంలో వేప చెట్టు కింద మేకలతో సహా చేరుకున్నారు. ఆ సమయంలో పిడుగు పడటంతో 34 మేకలు మృతి చెందినట్లుగా తెలిపారు. 4 లక్షల 92 వేల రూపాయల నష్టం వాటిలిందన్నారు. కాపుగల్లు గ్రామం లో నారాయణపేట జిల్లా దువ్వాడ గ్రామానికి చెందిన కారంభాయి ఎల్లేష్ కాపుగల్లు గ్రామానికి చెందిన ముత్తవరపు మురళి పొలంలో మేకలు మేపుతుండగా పిడుగుపాటుకు నాలుగు మృతి చెందినట్లుగా 68 వేల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. ఇదే సమయంలో కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన శెట్టి గోవిందస్వామి ఇంటి దాబా పై పిడుగు పడటంతో ఎలక్ట్రికల్ వస్తువులు టీవీ , లాప్టాప్, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, కూలర్ పూర్తిగా దెబ్బతిన్నట్లుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిలినట్లుగా తెలిపారు. పిడుగుపాటులో ఎవరికి ఎటువంటి ప్రాణష్టం జరగలేదని ఎమ్మార్వో తెలిపారు. విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లుగా ఆయన పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు...

- నివాళులర్పించిన మూసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ(అనంతగిరి) మే 21 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని అన్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు, రామినేని అప్పారావు, మీసాల లక్ష్మీనారాయణ, మేకల శీను, రామినేని శీను కీత లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ఐటి విప్లవ పితామహుడు రాజీవ్‌గాంధీ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి



**మంగపేట, మే 21 ( నినాదం న్యూస్ ) :** భారతదేశంలో ఐటీ రంగం ప్రవేశపెట్టడంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని ముందడుగు వేసిన రాజీవ్ గాంధీ భారతీయ ఐటి రంగ పితామహుడు అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షులు టీవీ. హిదాయతుల్లా ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై స్వర్గీయ భారత మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు అర్పించారు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున జాతీయ శోక దినంగా పాటిస్తారని అన్నారు. 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని, ఆ కాలంలోనే రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చి దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి పునాదులు వేశారని అన్నారు. రాజీవ్ గాంధీ మరణం భారతదేశ చరిత్రలో ఒక మహత్తర నష్టంగా పరిగణించబడుతుందని అన్నారు. భారతదేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారని,1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమలకు బీజాలు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. టెలికాం డిపార్ట్మెంట్ లో ఫోన్ సేవలను మెరుగుపరిచి, 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేసిన మహనీయుడని కీర్తించారు.
దేశవ్యాప్తంగా టీవీ ప్రసారాలు ప్రారంభించడంతో పాటు ట్రాక్ మ్యూజిక్ టెలిఫోన్ వినియోగాన్ని ప్రజాదరణకు తీసుకువచ్చిన రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించబడ్డారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషనా... పంచాయతీ అడ్డానా.?

- గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సైని సస్పెండ్ చేయాలి
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆంగోత్ ప్రశాంత్‌ను పరామర్శించిన డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్



**డోర్నకల్/మరిపెడ మే 21(నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్ లు ఇప్పుడు సెటిల్‌మెంట్ల అడ్డాలుగా మారుతున్నాయన్న డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక బస్తా నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడ్డ వ్యక్తి ఆంగోత్ ప్రశాంత్ ను కేసు నమోదు చేసి జైలుకు పంపాల్సిన ఎస్సై గిరిధర్ రెడ్డి విచక్షణ రహితంగా దాడి చేసి స్పృహ కోల్పోయిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేసినా ప్రశాంత్ ను పరామర్శించడం జరిగిందని తెలిపారు. కొన్నిచోట్ల పోలీసులు తమ పరిధిని దాటి వ్యవహరిస్తున్న తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారిందని,ఇది ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసాన్ని సన్నగిల్లజేస్తోంది.మొన్నటికి మొన్న చిన్న గూడూరులో ఓ సివిల్ పంచాయతీని ఏకంగా ఎస్ఐ డీల్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అస్తి తగాదాలు లేదా ఇతర సివిల్ పంచాయతీలు కోర్టు పరిధిలోకి వస్తాయని,ఒకవేళ సివిల్ వివాదంలో ఏదైనా క్రిమినల్ అంశం ఉంటే తప్ప పోలీసులు జోక్యం చేసుకోకూడదు. చిన్నగూడూరులో ఎస్ఐ సివిల్ పంచాయతీని డీల్ చేయడం వారి అధికార పరిధిని దాటినట్టే,ఇది చట్టానికి విరుద్ధం అని తెలిపారు.ఇక నిన్న పెద్ద గూడూరులో జరిగిన సంఘటన అయితే సకల నిబంధనల ఉల్లంఘనకు నిదర్శనం.ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకు పంపించాల్సిన కేసును,ఎఫ్ఐఆర్ చేసి,థర్డ్ డిగ్రీతో హ్యాండిల్ చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.చట్టాన్ని పరిరక్షించాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం గమనార్హం. ఈ ఉదంతంలో,బెల్లం బస్తాతో వెళ్తున్న వ్యక్తిని వెంబడించిన ఇద్దరు కానిస్టేబుళ్లు ?30,000 మరియు ఫోన్‌లు లాక్కున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.మేము మీ దగ్గర నుంచి 30,000 లాక్కున్నట్టు ఎస్సై కు చెప్తే నీ మీద కేసు చేపిస్తాం లేదంటే వదిలేస్తాం అని కానిస్టేబుళ్లు బ్లాక్ మెయిల్ చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇది దోపిడీ లేదా దొంగతనం కిందికి వస్తుందని, చట్టాన్ని రక్షించాల్సిన వారే నేరాలకు పాల్పడడం గర్హనీయం.వీరి వెనుక ఎవరున్నారో స్పష్టంగా తేటతెల్లమవుతోంది.అంతేకాకుండా, మేము డబ్బు లాక్కున్నట్టు ఎస్ఐకి చెప్పవద్దని బెదిరించడం బ్లాక్మెయిల్ కిందికి వస్తుంది.ఆ తరువాత కొద్దిసేపటికే ఎస్ఐ ఘటనా స్థలానికి వచ్చి,బాధితుడిని బీభత్సంగా కొడుతూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని,అక్కడ కూడా విపరీతంగా కొట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు.పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగంతో బాధితుడు స్పృహ తప్పిపోయాడని,అంతేకాకుండా మూత్రం పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారాని బాధితులు అంగోత్ ప్రశాంత్ ను స్వయంగా మహబూబాద్ జిల్లా హాస్పిటల్ లో పరామర్శించడం జరిగిందని తెలిపారు.పోలీస్ కస్టడీలో నిందితులను శారీరకంగా హింసించడం పూర్తిగా చట్ట విరుద్ధం మరియు అమానవీయం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) ప్రకారం ఇది పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన. సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో థర్డ్ డిగ్రీ పద్ధతులను తీవ్రంగా ఖండించింది.బాధితుడు స్పృహ తప్పిపోయి,మూత్రం ఆగిపోయేంత తీవ్రంగా కొట్టడం అనేక సెక్షన్ల కింద శిక్షార్హమైన నేరం.చట్ట విరుద్ధంగా వ్యవహరించి, ఒక మనిషి ప్రాణానికే ప్రమాదం తెచ్చిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు పోలీసు ఉన్నంత అధికారులను కోరారు.ఈ దారుణ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి,కానిస్టేబుల్ మరియు ఎస్ఐ సస్పెన్షన్, తొలగింపు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.. పరామర్శించిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ బీమా నాయక్, సాయికుమార్, సూర్యప్రకాష్,శ్రీకాంత్,రాందాస్, శివవర్మ,వినయ్,తరుణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**నర్సంపేట, మే 21(నినాదం):** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కొనుగోలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు.గురువారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది.నర్సంపేట మార్కెట్లో ధాన్యం రైతులను కలుసుకొని మాట్లాడటం జరిగింది.నర్సంపేట మార్కెట్లో ధాన్యం సరిపడ కాంటాలు పెట్టకపోవడం,పెట్టిన ధాన్యాన్ని వెంటనే షిఫ్ట్ చేయకపోవడం వలన మందకోడిగా కాంటాలు జరుగుతున్నాయన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని వేలాది ఎకరాలలో వరి పంట నూర్పిడి చేసి కల్లాలు తీసుకొచ్చి అమ్ముకోవడం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఖరీదు దార్లు బార్దాన్ సప్లై చేయక కాంటాలు సక్రమంగా పెట్టకపోవడం వల్ల సుమారుగా రెండు వారాల నుంచి కల్లాల మీద ధాన్యాన్ని పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ క్రమంలో వర్షాలు రావడంతో కల్లాల మీద ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునే ఏర్పాట్లు లేకపోవడం వలన వర్షానికి దాన్యం తడిసి ముద్దయిందన్నారు. దీనివలన రైతాంగము ఏం చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నిండా మునిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రభుత్వము, మంత్రులు చెబుతున్నట్టుగా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా రైతాంగానికి చెల్లించాలని బాబు డిమాండ్ చేశారు. ఈ సమస్యను నర్సంపేట రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి చరవాణి ద్వారా తీసుకపోవడం జరిగిందన్నారు.రైతులు తీవ్రమైన అవస్థల్లో ఉంటే అధికారులు ఎవరూ పట్టించు పోకపోవడం చాలా దారుణమన్నారు. ఆర్డిఓ వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చరవాణిలో హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే రైతుల వద్దకు వెళ్లి ఆందోళన చెందవద్దని,తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని రైతాంగానికి భద్రత ఇవ్వాలని బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమార్ స్వామి, సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్, గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, కుక్కల సతీష్,గడ్డమీద బాలకృష్ణ, కలకోట్ల అనిల్,దాసరి నరేష్, జెట్టి రాజు,జగన్నాథం, కార్తీక్, జాటోద్ వీరన్న, కందికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత దార్శనికుడు రాజీవ్‌గాంధీ



- నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, మే 21 (నినాదం న్యూస్) :** మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ అని నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ పిన్నవయసులో భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి టెలి కమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. ఐటి రంగంలో భారత్ సాధిస్తున్న అభివృద్ధి ఆయన కృషివల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రాజీవ్ గాంధీ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని ఆయన అన్నారు. ఆధునిక భావాలు కలిగిన వ్యక్తిగా అంతర్జాతీయంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం లో సుస్థిర స్థానాన్ని రాజీవ్ గాంధీ సంపాదించుకున్నారని, టెలి కమ్యూనికేషన్స్ రక్షణ వాణిజ్య విమానయాన సంస్థలలో దిగుమతి విధానాలను సంస్కరించడంతో పాటు ఆర్థిక వ్యవస్థలో అధిక విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలను ఆధునికరించడంలో ఆయన కృషి చేయడంతో నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలు ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ హత్య నుండి నేటి పహల్గాం ఉగ్రదాడి వరకు భారతదేశంలో ఉగ్రమూకలు దాడి చేస్తున్నాయని ఉగ్రవాదం వల్ల ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు పీడించబడుతున్నాయని ఉగ్రవాదం నశించిన రోజు ప్రపంచం శాంతియుతంగా స్వేచ్ఛావాయులు పీలుస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును ఉగ్రవాద నిరోధక దివాస్ గా జరుపుకుంటూ రాజీవ్ గాంధీకి, పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయ పౌరులకు ఘనంగా నివాళు లర్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఆదిత్య పాటిల్, నరేందర్ గౌడ్, రషీద్, రూరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహీందర్, పట్టణ ఉపాధ్యక్షులు శుభం, అర్మూర్ సృజన్, నాయీమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయీమ్, అక్రమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**నర్సంపేట, మే21(నినాదం):** పరిపాలనలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి దేశానికి వన్నె తెచ్చిన ప్రధానిగా రాజీవ్ గాంధీ పేరు పొందడం జరిగిందని మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోరాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. కీ. శే.రాజీవ్ గాంధీ చిత్రపటానికి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడు తూ ఐటీ, కమ్యూనికేషన్ రంగంలో దేశాన్ని ప్రగతి పదంలో నడిపించిన ఘనత రాజీవ్ కు దక్కుతుందన్నారు. మన దేశానికి అమూల్యమైన సేవలందించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, చింతల సాంబరెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,మాజీ సర్పంచ్ పెండెం రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ బత్తిని రాజేందర్,నూనె పద్మ,కొల్లూరి మధుకర్, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలలో ఇంటర్ విద్య రద్దును తీవ్రంగా ఖండిస్తున్నాం

- మహబూబాద్ జిల్లా స్వేరో అధ్యక్షులు భాషిపంగు మహేందర్



**డోర్నకల్ /మరిపెడ మే 21(నినాదం న్యూస్):** దంతాలపల్లి మండల కేంద్రంలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకుల కళాశాలలో ఇంటర్ విద్య రద్దు గురించి తెలంగాణ ప్రభుత్వం మరియు గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట సాంఘిక సంక్షేమ గురుకుల కలశాల రద్దును వ్యతిరేకిస్తూ ఇంటర్ విద్య కొనసాగించాలని లేకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని మహబూబాబాద్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బాషిపంగు మహేందర్ విలేకరుల సమావేశంలో తెలిపారు.గతంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గురుకులాల కార్యదర్శి గా వున్నప్పుడు గురుకులాల్లో విద్య ను అభివృద్ధి చేసి పేద పిల్లల లో అక్షర జ్ఞానాన్ని నింపారని,ఇప్పటి తెలంగాణ ప్రభుత్వం విద్యను పేద వర్గాలకు దూరం చేసి గురుకులాలను నిర్వీర్యం చేస్తుంది అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సతీష్ గౌడ్ స్వేరో మరియు ఉమేష్ స్వేరో,ఇండ్ల వెంకటేశ్వర్లు స్వేరో, నెమ్మతి రమేష్ స్వేరో,మంగళపల్లి త్యాగరాజు స్వేరో,మధుకుమార్ స్వేరో,పుల్లూరి ప్రశాంత్ స్వేరో,వేల్పుల నాగరాజు స్వేరో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

- ముఖ్య అతిథితులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య



**దమ్మపేట, మే 21(నినాదం న్యూస్):** ఏఐసీసీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు, మరియు మండల బ్లాక్ అధ్యక్షుల నియమకానికి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గతంలో పార్టీ కోసం నిజాయితీతో అహర్నిశల పనిచేసి సేవలందించిన అనుభవజ్ఞుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అర్హత, నిస్వార్థ సేవా దృక్పథం సామాజిక ప్రతిష్టను ప్రధానంగా పరిగణంలోకి తీసుకొని నూతన నాయకత్వానికి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే జారే తెలిపారు. కాగా దమ్మపేట మండల అధ్యక్షుడి రేసులో ఐదుగురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, జిల్లా అబ్జర్వర్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి ప్రమోద్ కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర..

**నర్సంపేట, మే 21(నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాళేశ్వరం ప్రాజెక్టు పై కుట్రలు చేస్తున్నదని ఎమ్మెల్యే మాజీ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు.కాంగ్రెస్, బిజెపిల కుట్రలను చేదిస్తూ అనుభవజ్ఞులైన నిపుణులచే రూపొందించిన సమగ్ర నివేదికను నేడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ముందు, రైతాంగం ముందు ఉంచుతుందన్నారు. మేధావులు, విద్యావంతులు, బుద్ధి జీవులు, ప్రజలు రైతన్నలు,యువత ఈ నివేదికను చదివి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ డామేజ్ జరిగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం, దుర్నీతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు.ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన ఆదరణను చూసి,సభ కోసం లక్షలాదిగా తరలివచ్చిన యువత, రైతాంగాన్ని చూసి ఓర్వలేక వారిని కేసీఆర్ ను దూరం చేసే కుట్రలో భాగంగా ఈ దుష్ప్రచారానికి తెర లేపారన్నారు. కాళేశ్వరం విచారణలో పిసి.ఘోష్ కమిషన్ గడువు ముగిసిందని ప్రకటించిన, కుట్రపూరితంగా తిరిగి రెండు నెలలు పెంచి వెంటనే గడియలో నిర్ణయం తీసుకుని కేసీఆర్ ,హరీష్ రావు కు నోటీసులు పంపించడం ఈ కుట్ర లో భాగమేనని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు చింతల నిర్మలరెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, మే21,(నినాదం న్యూస్):** మహానేత ఆధునిక సాంకేతిక విప్లవ కారుడు భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో ఆయిన చిత్రపటం కి పులమాల వేసి ఘ నంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు. ఈ సంద ర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకు రాలు చింతల నిర్మలరెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భౌతికంగా మన మధ్య లేక పోయిన ఆయన దేశానికి చేసిన సేవలు ఎవరు మర్చిపోలేనివి అన్నారు. తన చివరి శాశ్వ ఉన్నంత వరకు దేశం కోసం శ్రమించిన ధీరుడు. నీరు పేదలకి అండగా నిలిచిన ఆపద్బాంధవుడని ఆయన పేరు దేశ చరిత్రలో చిరుస్థాయిగా నిలిచిపోతుందని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చరిత్రను కొనియాడారు.

## మల్లాపూర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**నాచారం, మే 21 ( నినాదం న్యూస్)** : మల్లాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడు కలు ఘనంగా జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వ ర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన నెమలి అనిల్ కుమార్. ఈ కార్య క్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, మహిళా కాంగ్రెస్ నాయ కులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, బిసి, ఎస్సీ, ఎస్టి సెల్ నా యకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన
## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

- ఘనంగా స్వాగతం పలికిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కుత్బుల్లాపూర్ పర్యటనలో భాగంగా బాలానగర్ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయాన్ని పరిశీలించారు.

## ఛలో కొత్తూరు వాల్ పోస్టర్ విడుదల



**కొడంగల్ మే,21 (నినాదం న్యూస్) :** ఛలో కొత్తూరు వాల్ పోస్టర్ ను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో విడుదల చేశారు. ఈనెల 23 న బొంరాస్ పేట్ మండలం లోని కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహనీయులు ఛత్రపతి శివాజీ, మహాత్మా జ్యోతిరావు పూలే, డా"బాబాసాహెబ్ అంబెద్కర్ ల విగ్రహావిష్కరణ కు నియోజకవర్గ పరిధిలోని బహుజనులందరూ తరలి రావాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రో"కాశీం, ప్రజావాగ్గేయ కారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న లు రానున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యు.రమేష్ బాబు, డా"వెంకటేశ్వర్లు, న్యాయవాది వెంకటయ్య, ప్రవీణ్, అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు

## యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని, నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని శేరిలింగంపల్లి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన రాజీవ్ గాంధీ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి 18 సంవత్సరాలకి ఓటు హక్కును కల్పించి, కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం పురోగతి దశలో పయనిస్తోం దని అన్నారు. సార్వత్రిక రోగని రోధక కార్యక్రమం, సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్త నాత్మక మార్పులను తీసుకువ చ్చారాని తతెలిపారు. శేరిలింగంపల్లి నియో జకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ, బాప్పక యాదగిరి, మారేలా శ్రీనివాస్, జహంగీర్, నగేష్ నాయక్, మహిళల అధ్యక్షులు, నాయకులు కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు, ఆయాజ్ ఖాన్, శేఖర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సౌందర్య రాజన్, విజయ్ భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల నుండి మమ్మల్ని కాపాడండి

- బొంతపల్లి గ్రామ రైతుల డిమాండ్
- వర్షం పడితే చాలు వ్యర్థ జలాలు గలగల
- మెట్రో కేమ్ మరియు గ్రాన్యూ ల్స్ పరిశ్రమలు
- కంపెనీలో వదిలిన వ్యర్థ జలాలు రైతుల బోర్ల నుండి బయటకి రావడం







**జిన్నారం/ పటాన్ చెరు మే 21 (నినాదం న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉండటం వల్ల ముఖ్యంగా మెట్రో కెన్ మరియు గ్రాన్యూల్స్ నుండి వెలువడే వ్యర్థ రసాయన జలాలు కంపెనీలో ఉన్న బోర్ల ద్వారా భూమిలోకి వ్యర్థ జలాన్ని పంపడంతో కార్బన్ మోనాక్సైడ్ వంటి విశవాయులు భూమి,నీటిలో మరియు గాలిలో కలిసి స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడానికి తాగడానికి నీరు ఇక్కడి ప్రజలకు దొరకడం లేదు అని ఉన్నతాధికారులు పట్టించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిద్దె రాజు మరియు గ్రామ రైతులు కలసి మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగే నీరు,గాలిని కూడా కలుషితం చేశారు అని చిన్నపాటి వర్షం పడితే చాలు పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ జలాలు ఇక్కడి చెరువులోకి వదలటంతో చెరువులోని నీరు కలుషితం అయి చేపలు,జల చర జీవులు చనిపోవడం జరుగుతుందని. ఇక్కడి భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం కావడంతో తాగడానికి నీరు లభించక పోతుందని. ఈ నీరు సుమారు 2500 నుండి 3000 వరకు టీడీఎస్ ఉంటుంది పక్కనే ఉన్న మా బోర్లలో సుమారు 15 ఫీట్ల నుండి మెట్రో కేమ్ బోర్ల ద్వారా వదులుతున్న వ్యర్థ జలాలు బయటకు వస్తున్నాయని. ఇక్కడి ప్రజలు ఈ నీటిని కనీస అవసరాలు కూడాఉపయోగించలేకపోతున్నారు. ఈ ప్రాంతంలో నివసించే వారికి 100 లో ఒకరు అంగవైకల్యంతో,బుద్ధి మాంద్యంతో,శ్వాసకోశ వ్యాధులతో, క్యాన్సర్లతో ఇలా అనేక రకాల వ్యాధులతో సతమతమ వుతున్నారనీ ఏమి చేయాలో ఎవరిని అడగాలో తెలియక డబ్బులు ఉన్నవారు ఇక్కడ ఉన్న ఇళ్లను వదిలేసి కలుషితం లేని గ్రామాలలో వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. మరి ఏమి లేని వాని పరిస్థితి ఇక్కడే 100 సంవత్సరాలు ఆయుష్ తో ఉండాల్సిన వాడు 50 సంవత్సరాలకే అనారోగ్యానికి గురవుతున్నాడు హాస్పిటల్ కి వెళితే అక్కడ డబ్బుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి చేసేది ఏమీ లేక ఉన్నంతకాలం ఇలాగే ఉండాలని ఇకనైనా వ్యర్థ జలాలు వదిలే పరిశ్రమలు తొలగించాలని పిసిబి మరియు సంబంధిత అధికారులు పట్టించుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## కాలనీల అభివృద్ధికి సంక్షేమ సంఘాలు వారదులుగా నిలవాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీకి చెందిన నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం కాలనీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి అందరినీ కలుపుకుంటూ కాలనీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 125 - గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ -1 కాలనీ నూతన అధ్యక్షులు దేగల సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి బి. నర్సింహా రెడ్డి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, సభ్యులు మధుసూదన్ గుప్తా, డేవిడ్ రాజు, కె.శ్రీనివాస్, రసూల్, రమేష్, సోమశేఖర గౌడ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా ఉంటా

- మణిధర్ వర్మ కుటుంబాన్ని పరామర్శించిన
- బీఆర్ఎస్ యువనేత ఐలాపూర్ మాణిక్ యాదవ్



**జిన్నారం / పటాన్ చెరు మే 21 (నినాదం న్యూస్) :** 2025 మే 19 సాయంత్రం, ఐలాపూర్ గ్రౌండ్‌లో మహేశ్వరి అనే మహిళ కార్ డ్రైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో మణిధర్ వర్మ మరియు ఏకవాణి అనే ఇద్దరు పిల్లలపై కారు ఎక్కిన విషాదకర సంఘటన జరిగింది. ఈ ఘటనలో మణిధర్ వర్మ ప్రాణాలు కోల్పోవడం మానవాళిని దుఃఖానికి గురిచేసింది. ఈ ఘటనపై అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్లు 106, క్లాస్1 125 క్లాస్ ఎ కింద కేసు నమోదు చేయబడింది. బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీ ఐలాపూర్ మాణిక్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చొరవ తీసుకుని రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా పొందేందుకు సహాయం చేశారు. అయన మాట్లాడుతూ.... నరేందర్ తన బాల్య మిత్రుడని, ప్లంబింగ్ పనుల విషయాలతో అనేకసార్లు మాట్లాడినట్టు చెప్పారు. అయితే, డ్రైవింగ్ నేర్చుకునేవారు భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వయోజనులు, మహిళలు, చిన్నారులు వాకింగ్ కోసం గ్రౌండ్‌కి వస్తున్న నేపథ్యంలో, గ్రౌండ్‌లో డ్రైవింగ్ నిషేధం అనే నిబంధనను విధించడం జరిగింది. అందరూ ఈ నియమాన్ని గౌరవించి పాటించాలని మనవి. ఈ విషాద ఘటనపై మణిధర్ వర్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి మనోధైర్యాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తూ, మణిధర్ వర్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, మే 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలి కింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సర సన భారత దేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్ గాంధీదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, మహిళ అధ్య క్షురాలు కడియాల ఇందిరా డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల మే 21(నినాదం న్యూస్):** ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లో ని స్వగృహంలో చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి నవపేట్ మొయినాబాద్ షాబాద్ మండలాలకు సంబంధించిన 42 మంది లబ్ధిదారులకు, 20 లక్షల 59 వేల రూపాయల చెక్కులను చేవెళ్ల నియోజక వర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధప డుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు, వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనం దించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి ,షా బాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ,చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనా రిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ అను బంధ అధ్యక్షు లు, మైనారి టీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరె క్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి

- నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు
- జవహర్ నగర్‌లో ఆలస్యంగా వెలులోకి ఘటన

**జవహర్‌నగర్, మే21 (నినాదం న్యూస్):** ఓ మైనర్ బాలికపై నిందితుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి గబ్బిలాల పేట కెసిఆర్ నగర్లో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాలపేట కేసీఆర్ నగర్ లో అమ్మమ్మ వద్ద బాలిక నివసిస్తుంది. కర్నూలు జిల్లాకు చెందిన గుడిపాటి రాజు (35) ఆటో నడుపుతూ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి అదే కాలనీలో జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఇంట్లో కుటుంబ సభ్యులు లేకపోవడాన్ని ఆసరాగా మలచుకొని ఒంటరిగా ఇంట్లో ఉన్న బాలిక (14) వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాలిక ఏడ్చుకుంటూ కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపింది. బాలిక కుటుంబ సభ్యులు బుధవారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ వేడుకల్లో హాజరైన మాజీ మంత్రి



**మహేశ్వరం, మే 21( నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజక వర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన రాష్ట్ర గిరిజన నాయకులు రామావత్ విజయ థావూర్య నాయక్ కుమార్తె శిరీష వెంకటేష్ వివాహ వేడుకలు హైదరాబాద్ జిల్లా కర్మన్ ఘాట్ చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఏపీ ఆర్ గార్డెన్ మల్టీ ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవంగా వివాహ వేడుకలు జరిగినయి. నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడుగుల జంగయ్య, పీస్ కమిటీ సభ్యులు ఎం. నరసింహ చారి, ఎం. రమేష్, రఘునందన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, మే21 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ వి ఆర్ కాలనీ సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులు నాయకులు మరియు అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్. 350 మీటర్ల సిసి రోడ్డు పనులను పూర్తి నాణ్యతతో కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా పనులు చేపడుతున్నామని తెలియజేశారు. కాలనీ వాసులు అడిగిన వెంటనే స్పందిస్తూ పనులను పూర్తి చేయిస్తున్న కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలనీవాసులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**కాప్రా మే 21 (నినాదం న్యూస్):** జూన్ 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ ఎన్ శ్రీదేవి, సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి కిరణ్ కుమార్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ లోక్ అదాలత్ లో ఇరువర్గాల రాజీతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే జూన్ 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ గోడపత్రికలను అన్ని పోస్ట్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ పీ నర్సింహారెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**అల్వాల్, మే 21 (నినాదం న్యూస్) :** ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ సర్కిల్ అల్వాల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐటీ రంగం ను ప్రవేశపెట్టి అభివృద్ధి కి పాటుపడి పేద బడుగు వర్గాల శ్రేయస్సు కొరకు ప్రవేశపెట్టిన సంస్కరణల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి, సిఎల్ యాదగిరి, సూర్య కిరణ్, దేవేందర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, సంజీవ్ కుమార్, కృష్ణ గౌడ్, భాస్కర్, శేఖర్, రాజేందర్, దిడ్ల స్వామి, వి వి రావు, శకుంతల నాయుడు, వీనస్ మేరీ, బాబిత నిర్మల, రమాదేవి, లక్ష్మి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు



## సిరిసేడు గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్

- రూ.1.89 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపణలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఆర్టిఐ కార్యకర్త జవాజీ అనిల్



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అంకూస్ , గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అప్పటి ఎంపిఓ వెంకటేశ్వర్లు కుమ్మక్కై జిపి నిధులను కాజేశారని ఆర్టిఐ కార్యకర్త జవాజి అనిల్ తెలిపారు.గ్రామ పంచాయతీ పలు అభివృద్ధి పనుల పేరిట ఎంబీ నెం 18047 ఏకే 47 47023. నుంచి రూ.59829 వేలు. 15వ ఫైనాన్స్ నుంచి వేర్వేరు గా రూ 58,550. రూ.71776 వేలు మొత్తం రూ.1.89 లక్షలు కార్యదర్శి తన కుమారుని పేరిట డ్రా చేసినట్లు ఆయన పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం రూ.5 వేలకు మించి కుటుంబీకుల పేరిట గానీ, ఇతర అకౌంట్లకు గాని డబ్బులు పంపరాదు . గ్రామ అభివృద్ధి కోసం పని చేయవలసిన కార్యదర్శి,ఇక్కడ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీవో వెంకటేశ్వర్లు కార్యదర్శి తో కుమ్మక్కై అక్రమంగా నిధులు స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు.అక్రమార్కులకు అధికారుల అండదండలు, ప్రభుత్వ అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నిధుల దుర్వినియోగం సాగుతుందని ఆరోపించారు.నిధుల గోల్మాల్ పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి రికవరీ చేసి, బాధ్యులపై చట్టపరమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అనిల్ డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్
- రాచపల్లిలో ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): నకిలీ పత్తి విత్తనాలను అమ్మిన, కొనుగోలు చేసిన చర్యలు తప్పవని జమ్మికుంట రూరల్ సీఐ కోరె కిషోర్ ట్రైనీ ఎస్సై దీపక్ కుమార్ అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో బుధవారం పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మండలంలోని రాచపల్లి గ్రామంలో గల ఫర్టిలైజర్స్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా రైతులను మోసం చేయాలని నకిలీ విత్తనాలు అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యం ఉంచుతామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిష్టర్లలో పొందుపరచాలని చెప్పారు. రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే దాకా భద్రపరుచుకోవాలని, ఒకవేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుంచి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు.

## నేడు హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయండి

- గత 12 ఏళ్లుగా హనుమంతి జయంతి రోజున ఏక్తా యాత్ర నిర్వహిస్తున్న మంత్రి సంజయ్
- హిందూ ఏక్తా యాత్ర లో పాల్గొననున్న సామాజిక సమరసత కన్వీనర్ అప్పాల ప్రసాద్

.కరీంనగర్, మే 21(నినాదం న్యూస్):



. హిందూ సంఘటిత శక్తిని చాటడమే లక్ష్యంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం రోజున కరీంనగర్ లో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర"పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పెహల్గాం ఘటన నేపథ్యంలో దేశ ప్రజలంతా సంఘటితమై ఉగ్రవాద నిర్మూలనకు ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా హిందువుల్లో ఐక్యతా భావం నెలకొంది. ఈ నేపథ్యంలో రేపు నిర్వహించే 'హిందూ ఏక్తా యాత్ర'కు వేలాదిగా జనం తరలివచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. 'హిందూ ఏక్తా యాత్ర' 22న సాయంత్రం 4 గంటలకు వైశ్యాభవన్ నుండి మొదలై రాత్రి పొద్దుపోయేదాకా కరీంనగర్ సిటీలోని ముఖ్య కూడళ్ల మీదుగా సాగుతూ తిరిగి వైశ్యా భవన్ వద్ద ముగియనుంది. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి పొద్దుపోయేదాకా ఆయా కూడళ్ల మీదుగా ప్రజలకు అభివాదం చేస్తూ హిందుత్వ వాదుల్లో జోష్ నింపనుంది. వివిధ సాంస్కృతిక, కళారూపాల ప్రదర్శనతోపాటు పెహల్గాం ఘటన నేపథ్యంలో భారత సైన్యం ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ 'ఏక్తా యాత్ర కొనసాగనుండటం విశేషం. హిందువులను ఏకం చేసేందుకు ఆనాడు గణేష్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన బాల గంగాధర తిలక్ స్పూర్తితో బండి సంజయ్ కుమార్ కరీంనగర్ వేదికగా గత 15 ఏళ్లుగా ప్రతి ఏటా హనుమాన్ జయంతి నాడు హిందూ ఏక్తా యాత్ర' నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా గత ఏడాది హిందూ యాత్ర నిర్వహించలేదు. రెండేళ్ల అనంతరం నిర్వహిస్తున్న ఏక్తా యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల్లోని హిందువులను ఏకం చేయడంతోపాటు హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే వారంతా ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ఈసారి ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ కుల సంఘాలు, వృత్తి సంఘాలు, కార్మిక, ధార్మిక సంఘాల నాయకులు సైతం ఏక్తా యాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధమయ్యారు.వాస్తవానికి బండి సంజయ్ ఏక్తా యాత్ర ప్రాముఖ్యాన్ని తగ్గించేందుకు అనేక మంది ఏక్తా యాత్రలు నిర్వహించారు. అయితే అంతగా సఫలం కాలేదు. బండి సంజయ్ హిందూ ఏక్తా యాత్ర కు భారీ ఎత్తున ప్రజలు తరలివస్తుండటం, కరీంనగర్ ప్రజలంతా ఈ యాత్రను తిలకించేందుకు ఎదురు చూడటం ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో హిందూ ఏక్తా యాత్ర చాంపియన్ గా బండి సంజయ్ అవతరించారు. ఈసారి కనీవినీ ఎరగని రీతిలో హిందూ ఏక్తా యాత్ర ను జయప్రదం చేయాలని బండి సంజయ్ నిర్ణయించారు. హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్రకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## దేశం కోసం ఎనలేని సేవలు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ

.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్):



దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరు వలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లా డుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకు వచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్,హుజురాబాద్ టౌన్,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు, హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్,చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు,దశరథం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి శంకుస్థాపన

- డిసిసి కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.. ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు
- ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి




.కరీంనగర్, మే 21(నినాదం న్యూస్):మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు, నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి మానకొం డూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరై, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు 15లక్షల రూపాయల సుడా న్నిధులతో త్వరలో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ చాహత్ బాచ్ పేయ్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని, అన్నారు. ఎల్టిటి తీవ్రవాదుల బెల్టు బాంబుకు బలై ప్రాణాలు వదిలిన రాజీవ్ గాంధీ ని వారి కుటుంబ త్యాగాలను ప్రతి పౌరుడు నేటికీ స్మరించుకుంటున్నారని, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 15 లక్షల రూపాయల సుడా నిధులతో త్వరలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. .రాజీవ్ గాంధీ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని, కోరారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, 30 సంవత్సరాల క్రితం నాటి కాంగ్రెస్ నాయకులు నగేష్ ముదిరాజ్ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, కానీ కాలానుగుణంగా దెబ్బతిన్న ఆ విగ్రహ స్థానంలో కొత్తగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి త్వరలోనే జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి , సూచన మేరకు పెద్ద ఎత్తున రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం తో పాటు నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.అనంతరం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ గారు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణి నాయక్, కోర్వి అరుణ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ గారి సేవలను కొనియాడినారు.ఈ కార్యక్రమాలలో ఆరేపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గడ్డం విలాస్ రెడ్డి పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ వెన్న రాజమల్లయ్య నిహాల్ అహ్మద్ ఎండి అజీమ్ కామరెడ్డి రామ్ రెడ్డి కలువల రాంచందర్ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ అహమ్మద్ అలీ కుర్ర పోచయ్య ఆకుల నరసయ్య మామిడి సత్యనారాయణ రెడ్డి మహమ్మద్ చాంద్ ఆనంద్ కుమార్ కుంబాల రాజకుమార్ జీడి రమేష్ ములకల కవిత యోనా వెన్నం రజిత రెడ్డి జ్యోతి రెడ్డి వాసాల రవీందర్ హస్త పురం తిరుమల ముస్తాక్ జొన్నల రమేష్ ఎలగందుల మల్లేశం మేతరి శ్రీనివాస్ బత్తిని చంద్రయ్య గౌడ్, కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): దివంగత నేత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత దేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతి పిన్న వయస్కుడు అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రధానిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచిపోయాడని శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడని వారు తెలిపారు. రాజీవ్ గాంధీ మృతి చెందిన మే 21 న జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామారావు పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మండల మహిళ అధ్యక్షురాలు తోట స్వప్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి దేవస్థానం మాజీ చైర్మన్ కోటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు పిడుగు భాగ్యక్క ముద్దమల్ల రవి మండ అశోక్ యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్ పోతుల శ్రీనివాస్ ఎండి సంజు పార్లపల్లి నాగరాజు మైస మహేందర్ చిలువేరు రాజమౌళి తిరుపతి శ్రీనివాస్ ఆడెపు కిరణ్ దొడ్డే నవీన్ రాజ్ కుమార్ అశోక్ కలీం అనిల్ సుధాకర్ మొగిలి తదితరులు పాల్గొన్నారు

## వీణవంకలో ఘనంగా గ్రామ దేవతలకు జలాభిషేకాలు



.జమ్మికుంట మే 21( నినాదం న్యూస్) వీణవంక మండల కేంద్రంలో బుధవారం బీరన్న ఉత్సవాలు గ్రామ దేవతలకు జలాభిషేకాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వీణవంక గ్రామంలో జరుగుతున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున గ్రామదేవతలకు ఒగ్గు పూజార్ల సమక్షంలో గ్రామ దేవతలకు పాలు, నెయ్యి తో కూడిన జలాభిషేకాన్ని గొల్ల, కురుమ కుల బాంధవులు ప్రతి ఇంటి నుండి నిండు నీటి బిందెలను అలంకరించుకొని, పాలు, నెయ్యి, నీటిని తీసుకొని గ్రామంలోని గ్రామ దేవతలైన బీరన్న,పోచమ్మ, శివాలయం, వెంకటేశ్వర స్వామి, హనుమాన్ టెంపుల్, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, మాదేలయ్య, సమ్మక్క-సారలమ్మ, పెద్దమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి ఆలయాలలో ధ్వజ స్తంభాలకు ఒగ్గు పూజల సమక్షంలో ప్రత్యేక పూజలు జరుపుతూ, గొల్ల కురుమ కుల బాంధవులు, మహిళలు జలభిషేకాన్ని కుంభమేళాగా జరిపారు. ఈ జలభిషేకంలో మహిళలు నిండు బిందెలతో గ్రామం పురవీధుల గుండా బయలుదేరి , ప్రతి ఆలయంలో జలాభిషేకాన్ని కన్నుల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ కుల బాంధవులు, కుల పెద్దలు, ఒగ్గు పూజారులు, కుల బాంధవులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

### యువత డ్రగ్స్‌కు అలవాటు పడి

## జీవితాలను నాశనం చేసుకోవద్దు

### పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలి



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): యువత, విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జమ్మికుంట ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో డ్రగ్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడు అలవాట్లకు లోనై తమ భావి భారత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను వారి అలవాట్లను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు చోటు చేసుకుంటే మందలించి సక్రమమైన మార్గంలో పెట్టాలని ఎస్సై సూచించారు. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని వారు ఏం చేస్తున్నారు ఎలా ఉంటున్నారు అనే కోణంలో తల్లిదండ్రులు ఆలోచించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ కళాధర్ రాజు ఇక లేరు

### -ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన గొప్ప వ్యక్తి



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): అకుంఠిత కార్యదీక్ష పరుడు, విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన మహెూన్నతమైన వ్యక్తి, ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్ ఎర్రం రాజు కళాధర్ రాజు ఇకలేరు. వృత్తిని దైవంగా భావించి ఎంతోమంది జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేసి దేశానికి అందించిన గొప్ప క్రీడా గురువు ఎర్రం రాజు కళాధర్ రాజు ఇక లేడనే వార్త చాలామంది విద్యార్థులతో పాటు అందరితో కలిమిడిగా తిరిగిన తాను లేడనే వార్తను సన్నిహితులు, విద్యార్థులు క్రీడాలోకం ఊహించుకోవడం కష్టసాధ్యంగా మారింది. 1977 లో క్రీడా ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరిన కళాధర్ రాజు 2014 సంవత్సరంలో పదవి విరమణ పొందారు. ఆయన ఉద్యోగంలో ఉన్న సమయంలో వందలాది మంది విద్యార్థులను క్రీడల్లో ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించే స్థాయి వరకు క్రీడాకారులను తయారు చేసిన గొప్ప వ్యక్తి. ఆయన పర్యవేక్షణలో శిక్షణ పొందిన ఎంతోమంది విద్యార్థులు నేడు పోలీసు శాఖలో ఉద్యోగులుగా స్థిరపడి దేశానికి సేవ చేస్తున్నారు. కళాధర్ రాజు కాల్వ శ్రీరాంపూర్ ఆబాది జమ్మికుంట జమ్మికుంట సైదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా పనిచేసి వందలాదిమంది క్రీడాకారులను తయారు చేశారు. హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన కళా ధర్ రాజు బుధవారం హైదరాబాద్ లో మృతి చెందాడు అన్న విషయం తెలుసుకొని ఆయన శిష్యులు సన్నిహితులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన కళాధర్ రాజు మృతి బాధాకరమని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### కళాధర్ రాజు మృతి తీరనిలోటు....

**జాతీయ క్రీడాకారుడు .హెడ్ కానిస్టేబుల్ రాజు..** ఎంతోమంది విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారుచేసిన ఎర్రం రాజు కళాధర్ రాజు మృతి క్రీడాకారులకు తీరని లోటు అని సారు శిక్షణలో సుమారు 400 మంది ప్రస్తుతం పోలీసు శాఖలో పనిచేస్తున్నారని ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని జాతీయ స్థాయి క్రీడాకారుడు హెడ్ కానిస్టేబుల్ రాజు అన్నారు. కళాధర్ రాజు మృతి తీరని లోటు అని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## సీఐని సన్మానించిన జిల్లా సగర సంఘం నాయకులు



.జమ్మికుంట, మే 21 (నినాదం న్యూస్): ఇటీవల పోలీస్ శాఖ బదిలీలల్లో భాగంగా జమ్మికుంట పట్టణానికి నూతన సీఐగా రామకృష్ణగౌడ్ బాధ్యతలు స్వీకరించగా కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగరతో పాటు పలువురు సగర సంగం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు కుర్మిండ్ల అశోక్ కుమార్ సగర, బొడిపెల్లి సదానందం సగర తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ నరేందర్‌ను కలిసిన జెఏసి నాయకులు



.కరీంనగర్, మే 21(నినాదం న్యూస్): తెలంగాణ కరీంనగర్ ఎంప్లాయిస్ జెయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి పట్టణ తహసిల్దార్ ఈ నరేందర్ అదేవిధంగా కరీంనగర్ రూరల్ తాసిల్దార్ రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి వారికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు ప్రభుత్వం నుంచి రావలసిన ఐదు డిఏలు ఎంప్లాయిస్ హెల్త్ కార్డు పెండింగ్ బిల్లులు జిల్లా ట్రెజరీల ద్వారా ఎంప్లాయిస్ బిల్స్ సిపిఎస్ రద్దు అంశం పి ఆర్ సి ఇటీవలే ఏర్పాటైన ఎంప్లాయిస్ సమస్యల సాధన కోసం ఏర్పాటుచేసిన కమిటీ నవీన్ మిట్టల్ చైర్మన్ తో రాష్ట్ర జేఏసీ నేతలు మారం జగదీశ్వర్ అదేవిధంగా ఏలూరు శ్రీనివాసరావు చర్చల వివరాలను కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ తో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరిమేందర్ సింగ్, లవ కుమార్, మారుపాక రాజేష్, భరద్వాజ్, సుమంత్ రావు, వాస్తవికు, కామ్రుద్దీన్, పత్తం శ్రీనివాస్, రాజు,మోయిజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యలో ఉచిత విద్యా హక్కు చట్టం అమలు చేయాలి



.కరీంనగర్, మే 21(నినాదం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ నిబంధనలను పట్టించుకోకుండా ఉచిత విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాలు. విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్రంలో తాము అమలు చేయమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యా హక్కు చట్టం ప్రకారం అర్హత గల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను ఇవ్వమని ఏకపక్షంగా ప్రకటించడం సరికాదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యా శాఖ చెబుతున్న విద్యాశాఖ నిబంధనలకు వెతిరేకేస్తు కఠోర నిర్ణయం తీసుకోవడం కరక్ట కాదని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తప్పనిసరిగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి ప్రైవేట్ పాఠశాలలు15 నుండి 30 % ఫీజులు పెంచుకున్నారని ఆధిక ఫీజులు ప్రతి ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ఫీజులు పెంచుకున్నప్పుడు ఉచిత విద్యను ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ అధికారులు విద్య హక్కు చట్టాన్ని అమలు చేయించలని, కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా హక్కు చట్టం అమలకై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నిరుపేద విద్యార్థుల పక్షంలో పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## రోజును ఇలా ప్రారంభించండి.. ఒత్తిడి తగ్గి హాయిగా ఉంటుంది..!



.రోజును ప్రారంభించేటప్పుడే మనసు ప్రశాంతంగా ఉండాలి. ఉదయం కొద్దిసేపు నిశ్శబ్దంగా కూర్చుని ధ్యానం చేయడం వల్ల మనసులోని ఆందోళనలు తగ్గుతాయి. ఆలోచనలు స్పష్టంగా మారతాయి.మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇది గొప్ప మార్గం. రోజూ కనీసం 10 నిమిషాలు ధ్యానం చేస్తే ధైర్యం, ఓర్పు, స్థిరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.ప్రతిరోజూ ఉదయం ప్రాణాయామం చేయడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరానికి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరచడమే కాకుండా.. శరీరంలో ఉన్న విష పదార్థాలను బయటకు పంపుతుంది. దీనివల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది.నడక అనేది అత్యంత సరళమైన వ్యాయామం. ఉదయాన్నే పార్కులో లేదా ఇంటి చుట్టుపక్కల అరగంట నడవడం వల్ల శరీరంలోని రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది బరువు తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడుతుంది. ఈ అలవాటు శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది.వీలైనంత వరకు బయట దొరికే తక్కువ పోషకాలున్న ఆహారాలను నివారించాలి. జంక్ ఫుడ్ లో కొవ్వులు, చక్కెరలు ఎక్కువగా ఉండటంతో బరువు పెరగడం, షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల ఆరోగ్యానికి మేలు చేసే ఇంటి ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి.నవ్వు మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. స్నేహితులతో హాయిగా మాట్లాడటం, నవ్వుతూ గడపడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు హాయిగా ఉంటే శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.పోషక విలువలు ఉన్న ఆహారం మాత్రమే శరీరానికి కావాల్సిన శక్తిని ఇస్తుంది. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు సమంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. తాజా కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు, శనగలు, పప్పులు వంటివి ఆహారంలో భాగం చేయాలి.మంచి నిద్ర వల్లే శరీరంలోని అవయవాలు సరిగ్గా పని చేస్తాయి. నిద్రలో శరీరం విశ్రాంతి పొంది, కొత్త శక్తి వస్తుంది. ఎక్కువ రోజులు నిద్రపోకపోతే మానసిక అలజడి, జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే రాత్రి సరిగ్గా నిద్రపోవాలి.సూర్యకాంతి ద్వారా మన శరీరానికి కావాల్సిన విటమిన్ డి లభిస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ప్రకృతిలో గడిపిన ప్రతి క్షణం మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చెట్లు, మొక్కలు ఆక్సిజన్ ను విడుదల చేస్తాయి. వాటితో గడిపిన సమయం మన శరీరాన్ని శుభ్రపరిచి మనసుకు ప్రశాంతతను అందిస్తుంది.



# రోజు వాకింగ్ ఇలా చేస్తేనే ప్రయోజనం

*.సంపూర్ణ ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటు తగినంత శారీరక శ్రమ కూడా తప్పనిసరి అని వైద్యులు తరచూ చెబు తుంటారు. అందుకే ప్రస్తుతం చాలా మంది వాకింగ్‌ను ఎంచుకుంటు న్నారు.వ్యాయామం చేయలేకపోయినా, పరిగెత్త లేకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. వాకింగ్ చేయడం చాలా ఈజీ.. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. అయితే, మీరు రోజుకు ఎంత సేపు నడుస్తున్నారో ఎప్పుడైనా గమనించారా..? ఎంత సమయం వాకింగ్ చేయటం ఆరో గ్యానికి మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..*

.రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. దీర్ఘకాలంలో ఎంతో మేలు జరుగుతుంది. బరువు తగ్గేందుకు కూడా వాకింగ్ బెస్ట్ ఆప్షన్. డయాబెటిస్, బీపీ తగ్గించడంలో కూడా వాకింగ్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. రోజూ నడక వల్ల గుండె ఆరోగ్యం మెరగవుతుంది. నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, రోజువారీ వాకింగ్ వ్యక్తిగత ఆరోగ్యం, ఫిట్‌నెస్ స్థాయి, జీవనశైలి కారకాల ఆధారంగా మారుతుంది. సాధారణ ఆరోగ్య ప్రయోజనాల కోసం, వారంలో చాలా రోజులు కనీసం 30 నిమిషాల పాటు బ్రిస్క్ వాక్ లక్ష్యంగా పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు.నడకను మన దినచర్యలో భాగం చేసుకోవటం వల్ల మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. నడకతో పాటుగా చిన్నపాటి వ్యాయామాలతో శరీరాన్ని సాగదీయడం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. వాకింగ్‌తో కేలరీలను బర్న్ చేయడంలో, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. మీ కండరాలను బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.నడవడం, లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఎక్కడం లేదా భోజన విరామ సమయంలో నడకకు వెళ్లడం మీ దినచర్యలో భాగం చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. నడక ఒత్తిడిని తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా రోజూ 45-60 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు నడవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వారానికి కనీసం 300 నిమిషాలు అంటే 5 గంటలు చురుకుగా ఉండటం ద్వారా ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## రాగిపాత్రలో పాలు తాగితే ఏమవుతుందో తెలుసా..?



*.పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే, ఎప్పుడు తాగాలి. ఎంత తాగాలనే విషయాల గురించి చాలా మందిచెబుతూనే ఉంటా రు. ఈ నేపథ్యంలోనే ఏ గ్లాసులో తాగాలనేది కూడా అతి ముఖ్యమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు.రాగి గ్లాసులో నీళ్లు తాగితే ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, పాలు తాగితే ఏమతుందో తెలుసా..? రాగి పాత్రలో ఏవైనా ద్రవాలు నిల్వ చేసి తాగితే మంచిదే. ముఖ్యంగా నీరు తాగడం చాలా మంచిదని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు, పెద్దలు తరచూ చెబుతూనే ఉంటారు.. అయితే రాగి గ్లాసులో పాలు తాగితే ఏమౌతుందో ఇక్కడ తెలుసుకుందాం....*

.రాగి పాత్రలో లేదా గ్లాస్ లో నిల్వ చేసి నీటిని తాగడం ఆరోగ్యకరం. కానీ, అలాంటి రాగి పాత్రలో తాగకూడని కొన్ని పానీ యాలు, తీసుకోకూడని ఆహార పదార్థాలు ఉన్నాయి. ముఖ్యంగా పాలతో పాటు సంబంధిత ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో రాగి పాత్రలు లేదా గిన్నెల్లో నిల్వ చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. పాలు లేదా వాటి ఉత్పత్తులను రాగి పాత్రలో ఎక్కువసేపు నిల్వ ఉంచడం మంచిది కాదు. పాలలోని ఖనిజాలు, విటమిన్లతో రాగి చర్యలు జరుపుతుంది. ఇది ఫుడ్ పాయిజనింగ్‌కు దారి తీస్తుందని చెబుతున్నారు.రాగి అనేది లోహం. కాబట్టి వాటితో తయారు చేసే గ్లాస్ లేదా పాత్రలో ఉంచిన పాలను తీసుకుంటే వికారం, ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పాలు లేదా వాటి నుంచి వచ్చే పెరుగును కూడా రాగి పాత్రలో వేసుకుని తీసుకుంటే ప్రతిచర్యలు జరుగుతాయి. ఫలితంగా జీర్ణసమస్యలకు దారి తీస్తాయి. రాగితో తయారు చేసే పాత్రలు, గ్లాసుల్లో పాలు లేదా పెరుగు నిల్వ చేసే విషయంలో జాగ్రత్తగా ఉంటే ఉత్తమం అని నిపుణులు చెబుతున్నారు.అయితే, రాగి పాలలోని ఆమ్ల భాగాలతో చర్య జరుపుతుంది. ముఖ్యంగా పాలు కాస్తా పుల్లగా ఉంటే రాగి పాత్రలో ఎక్కువసేపు ఉంచితే అవి ప్రతిచర్య ఏర్పరిచి రాగి అయాన్స్ విడుదలవుతాయి. ఇది జీర్ణ సమస్యలు, వికారం, వాంతులకి కారణమవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## మునగ ఆకులతో ఎన్నో ప్రయోజనాలు? అస్సలు మిస్ కావొద్దు..!



.మునగకాయ ప్రయోజనాలు దాదాపు అందరికీ తెలిసిందే..కానీ, మునగ ఆకుల వల్ల కలిగే లాభాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మునగ ఆకుల ప్రయోజనం తెలిస్తే మాత్రం అందరూ వాటి వినియోగాన్ని మొదలుపెట్టడం ఖాయమని ఆరోగ్య నిపుణులు చెబుతు న్నారు.మునగ ఆకు ప్రయోజనాలు, ఆరోగ్య లాభాలేంటో తెలిస్తే చిన్న రెమ్మ కూడా వదిలకుండా దాచుకుంటారు.. ఎందుకంటే.. మునగ ఆకులో విటమిన్లతోపాటుగా లవణాలు, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.మునగాకులో ఉండే 46 రకాల సహజ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్‌ను అదుపు చేస్తాయి.

కీళ్లనొప్పులు తగ్గించడంలోనూ మునగాకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. గాయలను త్వరగా మానేలా చేయడంలో మునగాకు ముందు వరుసలో ఉంటుంది. మునగాకులో ఐరన్ అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగ ఆకును చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.మునగాకు జీర్ణక్రియకు సాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించ డలోనూ ఉపయోగపడుతుంది. మునగ కాయ, ఆకు మాత్రమే కాదు.. ఎండిన మునగ గింజల పొడి శరీరంలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు.




## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు
# అకౌంట్లోకి రాలేదా..?
### అసలు కారణం ఇదే!



.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది.అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**.ఆలస్యానికి ప్రధాన కారణాలు:**
సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి.

.ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**.ప్రభుత్వం హామీ ఏమిటి?**అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**.తీసుకోవాల్సిన చర్యలు:**
గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ..
# పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!



.దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్.ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది.మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 దాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు.సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం



.ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు.వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది.ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.ఉదాహరణకు ఈ పథకంలో గరిష్టంగా రూ.30 లక్షలు పెట్టుబడి పెట్టారనుకుందాం. ప్రస్తుతం ఇస్తున్న 8.20 వడ్డీరేటు ప్రకారం ప్రతి మూడు నెలలకు మీ చేతికి రూ.61,500 వస్తాయి. అంటే నెలకు రూ.20,500 అన్నమాట. ఉద్యోగ విరమణ చేసిన వారు ప్రతి నెలా జీతం మాదిరిగా ఈ వడ్డీని అందుకోవచ్చు.

## భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి..
### -గణనీయంగా పెరిగిన ఎగుమతులు



.భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి.ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది.భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

## హిందూ ఐక్యతను చాటేందుకు
# తిరంగా యాత్రకు తరలి రావాలి
### -బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కడారిఅశోక్ రావు



.సుల్తానాబాద్,మే 21(నినాదం న్యూస్): హిందూ ఐక్యతను చాటేందుకు తిరంగా యాత్ర కు తరలి రావాలి అని,ప్రతి హిందువు స్వచ్ఛందం గా తరలి రావా లని బీజేపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి, సీనియర్ నాయకులు కడారిఅశోక్ రావు పిలు పునిచ్చారు. ఈ తిరంగా యాత్రకు వేలాదిగా హిం దూ బంధువులు తరలిరావాలని కోరారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ,దేశ ప్రధాని నరేం ద్ర మోడీ సూచన మేరకు, తెలంగాణ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 23 న శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ఐటిఐ గ్రౌండ్ లో సా యంత్రం4 గంటలకు తిరంగాయాత్ర ప్రారంభం అ వుతుందనిఅన్నారు.ముఖ్యంగా ఈ యాత్ర భార త త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండ బోతోందని,వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క రు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుం డా పాల్గొని యాత్రను విజయవంతం కోరారు.అ లాగే తిరంగా యాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్టేటస్ పెట్టుకోవాలని తెలిపారు.

## పేదింటి ఆడపిల్లల పెళ్లిల పెద్దన్న రాజు నాయక్



.గోదావరిఖని మే 21 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామంలో ఏ పేదింటి యువతీ పెళ్లయిన పెద్దన్నల రాజు నాయక్ ముందుండి ఆర్థిక సాయం అందిస్తూ పెళ్లి కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఏది ఏమైనా పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే, ప్రజాసేవే ముఖ్యమని ముందు నడుస్తున్న రాజు నాయక్ పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయల ఆర్థిక సహాయంఅందించిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ బుధవారం భామ్లా నాయక్ తండాలో బాదావత్ మంజీ నాయక్ బుజ్జి కుమార్తె లావణ్య, నిక్లేష్ పెళ్లికి హాజరైన మాజీ సర్పంచ్ దంపతులు, లక్ష్మి రాజు నాయక్ హాజరై పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

## బాల్య వివాహాల నిర్మూలనకు
# పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి
### -జువైనల్ జస్టిస్ బోర్డ్ ఛైర్పర్సన్ అనంతలక్ష్మి



.ఆసిఫాబాద్, మే 21 ( నినాదం న్యూస్): బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జువైనల్ జస్టిస్ బోర్డ్ ఛైర్పర్సన్ అనంతలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కోర్టు హాల్ లో నాల్స చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 పై జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ యువరాజ. డీసీపీ ఓ బూర్ల మహేష్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 సెక్షన్ 13 ప్రకారం బాల్య వివాహాల నిలుపుదలకు ఇకా నుంచి జూనియర్ సివిల్ జడ్జిగా తాను ఇంజెక్షన్ ఆర్డర్లను జారీ చేస్తానని చెప్పారు. బాల్య వివాహాలకు సంబంధించి తన దృష్టికి తెరవాలని డీసీపీఓను ఆదేశించారు. బాల్య వివాహాలు.బాల కార్మిక వ్యవస్థ. పిల్లలపై లైంగికదాడుల నిర్మూలనకు సైతం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్యాన్ని బంధీ చేసి వారి హక్కులకు భంగం కలిగించేవారిని ఉపేక్షించరాని తెలిపారు. ఇందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె కోరారు.


## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ
# సమర్ధవంతంగా నిర్వహించాలి

- రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 అదనపు బోనస్
- కలెక్టర్ కుమార్ దీపక్



.చెన్నూర్ మే 21 (నినాదం న్యూస్): ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు, మట్టి గడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మంజూరైన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... నీటిపాలైన ధాన్యం



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 21(నినాదం న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించి, చేతికి వచ్చిన వరి ధాన్యం అమ్ముకునే సమయంలో కళ్లముందే నీటిపాలవడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని వివిధ గ్రామాలలో అరబెట్టిన ధాన్యం నీటిపాలైంది. ప్రతీరోజు మబ్బులు చూసి టార్పాలిన్లు కప్పుకోవడం, ఉదయం మళ్లీ ఎండకు తీయడం రైతులకు ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం కురిసిన కాల వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. అకాల వర్షంతో కళ్లాల్లోని ధాన్యంతో సహా కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం కూడా తడిసిముద్దయింది. జిల్లాలోని కౌటాల మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తుండగా, సాండ్గాం, వీరవెల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇటీవల ప్రారంభించారు. రైతులకు పరిధాన్యం చేతికొచ్చి దాదాపు నెలరోజులు కావస్తుంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలులో తీవ్ర జాప్యం జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో కొనుగోలు చేయడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం అకాల వర్షాలకు కౌటాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం వద్ద కుప్పగా పోసిన వరి ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ చేసేందుకు సరిపడా స్థలం లేకపోవడంతో రైతులు ఇళ్లవద్దనే ధాన్యం అరబెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు. డిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- కాల్వ మరమ్మత్తు,చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలి
- గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ



.పెద్దపల్లి, మే21(నినాదం న్యూస్): గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో చిన్న నీటిపారుదలు,లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు,ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని,కాలువలలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి



.పెద్దపల్లి, మే 21(నినాదం న్యూస్): పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల గత ఏడాదిగా దళితుడని వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా దళిత సంఘాల నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి డి.సి.పి,కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దళిత సామాజిక వర్గం నుంచి ఎంపీగా గెలిచిన గడ్డం వంశీకృష్ణ పట్ల మొదటి నుంచి ప్రోటోకాల్ పాటించకుండా,ఎంపీకి ఎలాంటి అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకుండా వివక్ష చూపుతున్నారన్నారని మండిపడ్డారు. ఇటీవల జరుగుతున్న కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం లేకపోగా దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటో లేకపోవడం దళితులను కలచివేసిందన్నారు.గత వారం రోజులుగా ఎంపీకి మద్దతుగా, అధికారులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అధికారులకు జ్ఞానోదయం కలగాలని కోరినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ సయ్యద్ సజ్జాద్,దళిత సంఘాల నాయకులు బొంకూరు కైలాసం,కుక్క చంద్రమౌళి,అమర జ్యోతి,కాంగ్రెస్ నాయకులు బాలసాని సతీష్, ప్రశాంత్,బండారు సునీల్,రవి పాల్గొన్నారు.

## వైభవంగా మానస- రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం



.పెద్దపల్లి,మే21(నినాదం న్యూస్): సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని బుధవారం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక చి.ల.సౌ. యన్.మానస, రేణుక యాకయ్య ఏకైక పుత్రుడు యమ్. రాజేష్ కళ్యాణం బుధవారం రోజున ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తం నాడు ఘనంగా జరిగింది.ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే,డిసిపి కరుణాకర్,అదనపు కలెక్టర్ డి.వేణు, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు బొంకురి శంకర్.జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి చేసుకుంటున్నా నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



.పెద్దపల్లి, మే 21(నినాదం న్యూస్): పెద్దపల్లి పట్టణంలో భారతరత్న దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతరత్న దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే అంతేకాకుండా మన భారత దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. యువతకు ఉపాధి అవకాశం కల్పించే దిశగా మనదేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు నూగుల మల్లయ్య,భూత గడ్డ సంపత్, అమ్రేష్,పాగాల సోనీ శ్రీకాంత్, తూములసుభాష్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు నదీమ్, తూముల మహేష్,గుర్రాల రాజు, దేవనంది దేవరాజ్,ఇటుకల మల్లేష్ పాల్గొన్నారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి




.పెద్దపల్లి, మే - 21(నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినందుకు వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీధర్ అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత 4 సంవత్సరాలుగా గర్భ సంచిలో గడ్డ తో ఇబ్బంది పడుతున్న మైనారిటీ మహిళకు.నేడు రక్తహినత,ఫిట్స్ ఉన్న విజయవంతంగా డా.అనసూయ డా. శ్రీధర్,డా.శౌరయ్య నిర్వహించారని ఆయన తెలిపారు.ఇలాంటి శాస్త్ర చికిత్సలు పెద్దపల్లి మాత శిశు హాస్పిటల్ లో నిర్వహిస్తున్నామని,అవసరం ఉన్న ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఆదేశాల మేరకు, వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు,శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నా యని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో కోరారు

## దేశం కోసం ఎనలేని సేవలు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఘనంగా రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి వేడుకలు



.సుల్తానాబాద్, మే 21 (నినాదం న్యూస్): దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరు వలేనివని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు .బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భం గా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనం తరం ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ప్రధా నిగా గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా కేంద్ర నిధు లు గ్రామ పంచాయతీలకే జమ చేసి పల్లెల అభి వృద్ధికి కృషి చేశారని అన్నారు.దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికి విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాల ను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.ఈ కార్య క్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బ య్య గౌడ్, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్, తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నన్ను బై, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్
### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్

.ఆసిఫాబాద్, మే 21 (నినాదం న్యూస్): జిల్లాలో జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం వీ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్. క్రిమినల్ కేసులు. ఎక్సైజ్. ఫ్యామిలీ మ్యాటర్స్. ఎన్ఐ. ఇతర సంబంధిత కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
### -డీఈవో ఎస్ యాదయ్య

.ఆసిఫాబాద్, మే 21(నినాదం న్యూస్): వచ్చే 3వ నుంచి నిర్వహించనున్న పదోతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో ఎస్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని. జూన్ 3 నుంచి 13 వరకు. ఉదయం 9:30 12:30 గంటల వరకు. జూన్ 3వ తేదీన ఉదయం 9:30 నుండి 12.50 గంటలకు పరీక్షలు ఉంటాయని. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటుతో పాటు విద్యార్థులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## గుంత.. వాహనదారులకు చింత



.మంచిర్యాల ప్రతినిధి, మే 21(నినాదం న్యూస్ ) : నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ వద్ద కల్వర్టుపై పెద్ద గుంత ఏర్పడింది. గుంత ఏర్పాటు నెలలు గడుస్తున్న మరమ్మతులు చేయకపోవడంతో క్రమంగా పెద్దదవుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం రాత్రివేళల్లో ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. గుంత ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు వాపోయారు. వాహనదారులు అక్కడి వరకు రాగానే వాహనాలు అదుపు చేయలేక ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో గుంత కనిపించడం లేదని వాహనదారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి
### -కలెక్టర్ కుమార్ దీపక్



.మంచిర్యాల ప్రతినిధి మే 21,(నినాదం న్యూస్): జిల్లాలో ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామపాలన అధికారుల ఎంపిక పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచార శాఖల అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రశ్నపత్రాల భద్రత కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తహసిల్దార్ తో పాటు భద్రత సిబ్బందితో ప్రశ్నాపత్రాలను తరలించడం జరుగుతుందని, పరీక్ష ముగిసిన తర్వాత పూర్తి భద్రత మధ్య జవాబు పత్రాలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మే 21(నినాదం న్యూస్):** పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యా యులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని, సమాజా నికి దిక్సూచిగా వ్యవహరించాలని అన్నారు. ప్రధానోపాధ్యా యులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించబడ తాయని, వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని అన్నారు.

# ఏసీబీ వలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

- ఎంబీ చేసేందుకు లక్ష డిమాండ్..?
- వెంబడించి పట్టుకున్న ఏసీబీ అధికారులు






**కోదాడ (చిలుకూరు),మే 21(నినాదం న్యూస్):** చిలుకూరు మండలం శీత్ల తండాకు చెందిన ఆర్డబ్ల్యూఎస్ అధికారిని మంగళవారం అర్ధరాత్రి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పూర్తి వివరాల్లోకెళితే శీతా తండాకు చెందిన ఇస్లావత్ వినోద్ కుమార్ సూర్యాపేటలో ఏఈగా పని చేస్తున్నారు. ఆయన గతంలో మహబూబ్ నగర్ జిల్లాలోని మార్తాల్ లో ఆర్ డబ్ల్యూఎస్ లో ఏఈగా విధులు నిర్వహించారు. ఆ సమయంలో ఆ శాఖకు సంబంధించిన పనులు చేసిన కొందరు తమ పనుల విషయమై ఎంబీ చేసేందుకు వినోద్ ను కలిశారు.రూ. లక్ష ఇస్తే ఎంబీ చేస్తానని, డబ్బులు తీసుకుని కోదాడ రావాలని వినోద్ వారికి సూచించారు. తన అన్న కొడుకు మూర్తితో కలిసి కారులో కోదాడలోని ఫుడ్ ప్లాజా సమీపంలోకి వచ్చి వెయిటింగ్ చేస్తున్నారు. వినోద్ సంబంధిత వ్యక్తుల నుంచి డబ్బులు తీసుకున్నాడు. అనంతరం తమను ఎవరో వెంబడిస్తున్నారనే అనుమానం రావడంతో మూర్తిని అక్కడే దించేసి వినోద్ శీత్ల తండా ఇంటికి వెళ్లాడు. విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి వినోద్ ను అరెస్ట్ చేసి విచారణ కోసం సూర్యాపేట తరలించారు. బుధవారం తండాలోని మూర్తి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,మే 21 (నినాదం న్యూస్) :** అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని నెల్వల్ పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్క పేదవారికి కూడా పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. దేవరకొండ నియో జకవర్గం లో 3500 ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగుతుందని ఆయన చెప్పారు. మిగిలిన పేదవారికి రెండవ దశలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ కు పెండింగ్ బిల్లులు చెల్లించి, అట్టి ఇండ్లను పూర్తిస్థాయిలో నిర్మించి, లబ్ధిదారులకు అందజేయడానికి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలవారీగా అధికారులు బిల్లులు చేసిన వెంటనే లబ్ధిదారుల ఖాతాలోకి డబ్బు చేరుతుందన్నారు. లబ్ధిదారుడు తన ఇంటి నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా మధ్య దళారులకు గాని అధికారులకు గాని ఇవ్వాల్సిన అవసరం లేకుండా తమ ప్రభుత్వము పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని తీదేడు, నెల్వల్ పల్లి, ఉప్పరపల్లి, తిరుమలాపురం గ్రామాలలో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణం కోసం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో కనీస సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మండల ప్రత్యేక అధికారి ద్వారక్,ఎంపీడీవో సుజాత, పి ఆర్ డిప్యూటీ ఇ ఇ. జీవన్ సింగ్, డిప్యూటీ తాసిల్దార్ ఎండి.అర్షద్, ఏఈలు ఆర్. వినయ్ కుమార్, శేఖర్, ఎస్సై రామ్మూర్తి,మాజీ సర్పంచులు కాయితి జితేందర్ రెడ్డి, గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, అంగిరేకుల గోవర్ధన్, రావు వెంకట్ నరసింహ రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి లు జంగిటి నరసింహ యాదవ్, హరిలాల్ నాయక్, మాజీ ఎంపీపీ రవి నాయక్, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల నాయకులు గుణమోని కొండల్ యాదవ్, కాసారపు శ్రీనివాస్, ఎస్.కె. సలీం పాషా, మెండే వెంకటయ్య, గార్లపాటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి చిన్న పెద్దమ్మ తల్లి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి చిన్న పెద్దమ్మ తల్లి అని, దుష్టజనశిక్షణకు, భక్తజనరక్షణకై యుగయుగాల నుండి అవతరిస్తున్న ఆది పరాశక్తి అని, ఆ తల్లి దివ్యానుగ్రహంతో లోకమంత సుఖశాంతులను ప్రసాదించాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల చిన్న పెద్దమ్మ దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మా అని పిలిస్తే పరుగునవచ్చి కాపాడే తల్లి అని, కోరిన వారికి కొంగుబంగారంగా వరాలు ఇచ్చే మహిమాన్విత తల్లి అని, ఆ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య యాదవ్, సాంబశివరావు, రాంచందర్, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, అనిల్, సంతోష్, గంగాధర్, రవి, శ్రీనివాస్ గుప్తా, మహేందర్, తైలి కృష్ణ, రంగస్వామి, మల్లేష్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక

- కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.




# హరిహర వీరమల్లు నుంచి మరో పాట

- అసుర హననం అంటూ.. పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కోక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.

# అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

**విడుదల ప్లాన్ జూలైకి వాయిదా**




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టెయిన్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..

# అవకాశాలు రాకుండా తొక్కేశారు



ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝూన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝూన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది. మాలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. అయితే దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజకీయంగా తనని ఇబ్బందికి గురి చేశారని, అందుకే అప్పట్లో వదిలేశానని చెప్పింది.

# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

- ఆగస్టులో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం




కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్ఫి జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎలాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741